# జడ్పీ సీఈవోగా నైదియదేవి బాధ్యతలు



పుష్పగుచ్చంతో స్వాగతం పలికిన సిబ్బంది

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :

ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ సీఈఓగా వై. నైదియదేవి గురువారం జిల్లా పరిషత్ సీఈఓ గా బాధ్యతలు స్వీకరించారు. కొత్తగా జిల్లా పరిషత్ కార్యాలయంకు వచ్చిన ఆమెకు జిల్లా పరిషత్ సిబ్బంది స్వాగతం పలికారు. నూతన సీఈవోకు ప్రోటోకాల్ క్యాంప్ క్లార్క్‌గా జూనియర్ అసిస్టెంట్ పి. రఘురాంను జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ ఉత్తర్వులు జారీ చేశారు. నూతన ఐఏఎస్ అధికారి రాకపై జడ్పీ కార్యాలయ సిబ్బంది ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


17వ వసంతంలోకి

నేటి దినపత్రిక

సూర్య

అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా

శుక్రవారం | 12 జనవరి 2024 | పేజీలు 11



విధుల్లో మంచి పనితీరు కనపరిచిన పోలీసులకు పురస్కారాలు
జిల్లా ఎస్పీ చేతుల మీదుగా 74 మందికి ప్రశంసా పత్రాలు అందజేత 05

వరుసగా వ్యవసాయ బోరు బావుల కేబుల్ వైర్ల చోరీలు
అన్నదాతలకు కంటి మీద కునుకు కరువవుతున్న వైనం 07

ప్రాథమిక కేంద్రాలలో ప్రసవాలు చేయాలి
డీఎంహెచ్ఓ డాక్టర్ ఈబీ దేవి 08

జగన్ పాలనతో రాష్ట్రం అధోగతి..
టిడిపి ఇంచార్జ్ కందికుంట వెంకటప్రసాద్ 08




## జగన్ మాట ఇచ్చాడు అంటే నిలబెట్టుకుంటాడు..

-చంద్రబాబువి అన్ని బూటకపు హామీలే...

-పల్లెబాట సభల్లో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

లేపాక్షి మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2019 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశాడని గతంలో ఆయన పాదయాత్ర చేసినప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా ఆచరణలకు తెచ్చిన ఘనత మన ముఖ్యమంత్రిదే అని మంత్రి పెద్ద రెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.గురువారం ఉదయం పల్లెబాటలో భాగంగా కోడిపల్లి, చోళసముద్రం, బిసలమానేపల్లి, నాయనపల్లి, కల్లూరు, కొండూరు గ్రామపంచాయతీలలో ప్రజాప్రతినిధులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. అనంతరం పలు వేదికల పైన మాట్లాడిన మంత్రి పక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు అదేవిధంగా హిందూపురం శాసనసభ్యుడు బాలకృష్ణ పై విమర్శల వర్షం కురిపించాడు.చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ బూటకాలేనని గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మహిళలకు, రైతులకు, యువతకు మోసం చేసిన ఘనత బాబుకే దక్కుతుందని, ప్రజలు గుర్తించి 2019 సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్సీపీకి అత్యధిక స్థానాలను ఇచ్చి గెలిపించారన్నారు. రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో మరల అదేవిధంగా అత్యధిక స్థానాల్లో వైసీపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ప్రతి ఇంటికి ఇచ్చిన సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తు చేశారు అన్ని వర్గాల ప్రజలకు మా ప్రభుత్వం ద్వారా సంపూర్ణ న్యాయం చేసామని,ముఖ్యంగా మహిళలకు, రైతులకు, విద్యార్థులకు అనేక పథకాలు అందించామని,బటన్ నొక్కడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా నేరుగా వారి ఖాతాల్లో డబ్బు జమ అయ్యిందన్నారు.హిందూపురం ఎమ్మెల్యే స్థానానికి కురుబ దీపికఅమ్మ,


మిగతా 4లో




## వరుసగా 8వ విడత జగనన్న తోడు ఖాతాల్లో జమ

జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:

తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వరుసగా 8వ విడత జగనన్న తోడు పథకం కింద. పూర్తి వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ, చిరు వ్యాపారులు ఒక్కొక్కరికి రూ.10,000 అంతకు పైగా రుణాలు.. 3,95,000 మంది చిరు వ్యాపారులకు వడ్డీలేని రూ.417.94 కోట్ల కొత్త రుణాలు, మొత్తం 16,73,576 మంది లబ్ధిదారుల్లో ఈ విడత చెల్లించాల్సిన 5.81 లక్షల మంది లబ్ధిదారులకు రూ.13.64 కోట్ల వడ్డీ రీయింబర్స్‌మెంట్‌తో కలిపి మొత్తం రూ.431.58 కోట్లను బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్


03




## ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండండి

జిల్లాలోని పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం

జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :

అనంతపురం పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈరోజు జిల్లాలోని ఎస్సై, ఆపైస్థాయి పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, పోలీసు స్టేషన్ల నిర్వహణ, శాంతి భద్రతల పరిరక్షణ, తదితర అంశాలతో పాటు డయల్ - 100, పి.సి.ఆర్, బ్లూకోల్ట్స్, రక్షక్ వాహనాలపై మరియు డి.పి.ఓ కు వచ్చిన అన్ని రకాల పెండింగ్ పిటీషన్లపై సమీక్ష చేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడారు. రానున్న ఎన్నికల దృష్ట్యా జిల్లాలోని అందరు పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ముందస్తు ప్రణాళికలు, చర్యలు అవసరం ఉందని అన్నారు. ఫ్యాక్షన్ మరియు సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా చట్టపరమైన చర్యలుండాలి. నేర చరిత కల్గిన వారు, ట్రబుల్ మాంగర్స్ పై ప్రత్యేక నిఘా కొనసాగించాలి. సత్ప్రవర్తనతో జీవించాలని లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవని సూచించాలన్నారు. గ్రేవ్ కేసుల్లో దర్యాప్తు త్వరితగతిన ముగించి కోర్టుల్లో నంబర్లు తీసుకోవాలన్నారు. గ్రేవ్ కేసుల్లో తప్పనిసరిగా నిందితులకు శిక్షలు పడేలా చర్యలుండాలి. కేసులు వీగిపోకూడదు అని తెలిపారు.


మిగతా 02 ▸▸






## ప్రశాంతి నిలయంలో ఆకట్టుకున్న విద్యార్థుల క్రీడా సంబరాలు...

పుట్టపర్తి. మేజర్ న్యూస్:

ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో సత్యసాయి విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు నిర్వహించిన క్రీడా సంబరాలు అందరిని ఆకట్టుకున్నాయి. గురువారం ఉదయం ప్రశాంతి నిలయంలోని హిల్ వ్యూ స్టేడియంలో క్రీడా సంబరాలు వైభవంగా జరిగాయి. సత్యసాయి ట్రస్టు సభ్యులు రత్నాకర్, చక్రవర్తి తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా సంబరాలు ప్రారంభించారు.


మిగతా 4లో

## పలు వైసీపీ కుటుంబాలను పరామర్శించిన ఎంపీ తలారి రంగయ్య



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో పలు వైసీపీ కుటుంబ సభ్యులను అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య గురువారం నాడు పరామర్శించారు. మండల కేంద్రంలోని సచివాలయ కన్వీనర్ మంగళ నాగరాజు గత కొన్నిరోజులగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం స్థానిక సర్పంచ్, వైసీపీ నాయకుల తెలుసుకున్న కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త అనంతపురం పార్లమెంట్ సభ్యులు రంగయ్య గురువారం సాయంత్రం మంగళ నాగరాజు కుటుంబం సందర్శించి నాగరాజు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలో గత రెండు రోజుల క్రితం మరణించిన ఈడిగ కృష్ణమూర్తి, కరెంటు సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆ కుటుంబాలకు వైసీపీ పార్టీ అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మారుతీశ్వరిరామమూర్తి, వైసీపీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, జడ్పిటిసి రాధాస్వామి, వైస్ ఎంపీపీ భీంరెడ్డి, ఎంపీటీసీలు ఈరన్న, గంగమ్మ హనుమంత రాయుడు, మందలపల్లి భీమప్ప, మంగళ మూర్తి, సచివాలయ మండల కన్వీనర్, రాము, కుందుర్పి సచివాలయ కన్వీనర్ నాగలక్ష్మి, ముస్లిం మైనార్టీ జిల్లా నాయకులు ఆతావుల, పలువురు వైసీపీ నాయకులు, మండల ప్రజలు పాల్గొన్నారు.

## పాళ్యం గ్రామంలో "భవిష్యత్తుకు గ్యారెంటీ"



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** చంద్రబాబు నాయుడు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారంటీ పథకాల గురించి నియోజకవర్గ ప్రజలకు వివరించే కార్యక్రమంలో భాగంగా గురువారం టీడీపీ అనంతపూర్ పార్లమెంట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు పామిడి మండలంలోని పాల్యం గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడుని మళ్ళీ ముఖ్యమంత్రిగా చేయాల్సిన అవసరం గురించి, ప్రజలలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కిషోర్, గోవింద నాయక్, పార్థసారథి, రాజేష్, కృష్ణ, మధు, దేవరపల్లి సర్పంచ్ ప్రతాప్, తిరుపాలు, రామంజి, శీన, నల్లప్ప, మునీంద్ర, ప్రతాప్, చాగంటి గోవిందరాజులు, రామయ్య, నారాయణ, కదిరప్ప, మనోహర్, ఉమా నాయక్, రాధా, జానకి, మాధవి, తెలుగుదేశం కార్యకర్తలు మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర'లో భాగంగా జి కొట్టాలలో గ్రామ సభ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా గురువారం గుంతకల్లు మండల పరిధిలోని జి కొట్టాల గ్రామం నందు గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారిని కే స్వాతి జి కొట్టాల గ్రామములకు గాను 403 మంది రైతులు ప్రధాన మంత్రి కిషన్ సమ్మాన్ పథకం ద్వారా లబ్ధి పొందారని, అలాగే ప్రభుత్వం వారు రైతులకు సబ్సిడీ ద్వారా ఇస్తున్న డ్రోన్ పని చేయు విధానము మరియు డ్రోన్ యొక్క ఉపయోగాలు గురించి అలాగె నానో యూరియా, డిఎపి ప్రాముఖ్యతను గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మండల స్థాయి అధికారులు పాల్గొనడం జరిగిందని తెలియచేశారు.

## బెలుగుప్ప మండలంలో కులగణన కార్యక్రమం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల 19వ తేదీ నుంచి 28వ తేదీ వరకు బెలుగుప్ప మండలములో కులగణన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో రామచంద్ర తెలిపారు. అనంతరం మాట్లాడుతూ కులగణన సర్వేలో వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి తిరిగి సర్వే చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రజా ప్రతినిధులు, ప్రజలు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని కోరడమైనది.

## అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు



**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో ఉన్నటువంటి సిరి భోగేశ్వర స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని అలంకరించారు. స్వామివారిని దర్శించుకునేందుకు అమావాస్య సందర్భంగా వందలాదిమంది భక్తాదులు తరలివచ్చారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ అమావాస్య సందర్భంగా స్వామివారిని ప్రత్యేక అలంకరణ చేసి అలంకరించడం ప్రతి అమావాస్యకు అలంకరిస్తూ ఉంటాం అంతేగాక అమావాస్య రోజు స్వామివారిని దర్శించుకుంటే వారికి ఎటువంటి సమస్యలు ఉన్నా వెంటనే తొలగిపోతాయని భక్తాదుల విశ్వాసం అని ఆలయ ప్రధాన అర్చకులు తెలియజేశారు.

## డిప్యూటీ తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన పట్ర సంఘం కులస్తులు



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :**మండలంలో అనేక గ్రామాలలో నివసిస్తున్న పట్ర కులస్తులకు పట్రా బీసీ -ఎ కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వడంలో అనేక కారణాలవల్ల జాప్యం జరుగుతున్నందువలన అనంతపురం జిల్లా పట్రా సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు ఈ సమస్యను స్టేట్ కమిటీ దృష్టికి తీసుకొచ్చి పరిష్కారం మార్గం చూపాలని కోరగా ఈరోజు స్టేట్ కమిటీ అధ్యక్షులు హనుమంత రాయుడు గౌరవాధ్యక్షులు పెద్దపోతుల చిన్న ఆంజనేయులు మరియు స్టేట్ ప్రధాన కార్యదర్శి తలుపుల శ్రీనివాస్ నాయుడు, చీమల శ్రీనివాసులు గార్లదిన్నె మండలం డి డిప్యూటీ తాసిల్దారు విజయ్ కుమార్ ను కలిసి జి.ఓ.ఎం.ఎస్ నం 8 తేదీ 28 ఆగస్ట్ 2006 కాపీలను రెప్రజెంటేషన్ తో పాటు జతచేసి రెవెన్యూ డిపార్ట్మెంట్ అధికారులకు స్టేట్ కమిటీ పెద్దలు క్షుణ్ణంగా వివరించి, జి.ఓ.ఎం.ఎస్ నం 17 , 2016 ప్రకారం మోస్ట్ బ్యాక్వర్డ్ కాల్స్ లిస్టులో కూడా మా పట్రా కులం ఉన్న విషయాన్ని రెవెన్యూ అధికారులకు వివరించడం జరిగింది అలాగే కేంద్రంలో ఓబీసీ లిస్ట్ లో ఉన్న పట్రకుల వివరాలు మరియు పత్రాలను కూడా గార్లదిన్నె రెవిన్యూ అధికారులకు అందజేయడం జరిగింది.

ఈ విషయం పైన గార్లదిన్నె రెవిన్యూ అధికారులు స్పందిస్తూ పట్రకలస్తులున్న గ్రామాలలో వారి బంధువులు మరియు ఇరుగు పొరుగు వారిని సంప్రదించి నైబర్ సర్టిఫికెట్ తీసుకొని వారికి పట్ర కుల ధ్రువీకరణ పత్రాలు అందజేస్తాము అన్నారు. ఈ కార్యక్రమం లో అనంతపురం జిల్లా అధ్యక్షులు పట్రా లక్ష్మీనారాయణ , ఉపాధ్యక్షులు సీమల శ్రీనివాసులు మరియు జీనుగుల రమేష్ బాబు, కార్యదర్శులు మేకల రాము పిల్లల శివరాం, పెద్దపోతుల రమణ రెవెన్యూ డిపార్ట్మెంట్ ఓం ప్రకాష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండండి



మొదటి పేజీ తరువాయి

బాధితులకు న్యాయం జరగాలంటే ... నేరం జరిగాక ఘటనా స్థల పరిశీలన, సాక్ష్యాధారాలు సేకరణ, కేసు నమోదు, నిందితుల అరెస్టు, దర్యాప్తు, ఛార్జిషీటు దాఖలు, కోర్టు ట్రయిల్స్ వరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో దిశానిర్దేశం చేశారు. చీటింగ్ కేసులు, దొంగతనాల కేసుల ఛేదింపునకు కృషి చేయాలి...ఎన్ బి డబ్ల్యులు పక్కాగా అమలు చేయాలన్నారు. రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా వేయండి. సత్ప్రవర్తనతో మెలగాలని సూచించాలన్నారు. జిల్లా ప్రశాంతత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం హెూదాలు మరచి అందరం కలిసి సమిష్టిగా పని చేద్దాం. విధులు సమర్థవంతంగా నిర్వర్తిద్దాం అని తెలియజేశారు.

ప్రాపర్టీ నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి. విజిబుల్ పోలీసింగ్ పెంచాలి. బీట్స్ రీ ఆర్గనైజ్ చేయాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలను ఆపాలి. ఇసుక, అక్రమ మద్యంకు తావుండకూడదు. నగదు, విలువైన ఆభరణాల అక్రమ తరలింపు జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి. గంజాయిపై నిఘా ఉంచాలి. ఎక్కడా విక్రయాలు జరుగకూడదు. పొరుగు రాష్ట్రం నుండీ వచ్చే అక్రమ పెట్రోల్ అమ్మకాలు నియంత్రించాలన్నారు. జిల్లాలో మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగులకు తావుండకూడదు. కింది స్థాయి మట్కా బీటర్ నుండీ నిర్వాహకుల వరకు ఎవర్నీ వదలొద్దు అని తెలిపారు. పోలీసు స్టేషన్ కు వచ్చే ప్రజల సమస్యలను పక్కాగా వినాలి. చట్ట పరిధిలో న్యాయం చేయాలన్నారు. సామాన్య ప్రజల సమస్యలు/ బాధలను సులువుగా తీసుకోవద్దు. ప్రాధాన్యతగా పరిగణలోకి తీసుకోండి అని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, మహిళా సమస్యలు, అఘాయిత్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వీటి నియంత్రణలో భాగంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సమస్యలు ముందుగానే గుర్తిస్తే తీవ్రం కాకుండా జాగ్రత్తపడొచ్చని మహిళా పోలీసులకు సూచనలు చేశారు. కుటుంబాల్లో ఉన్న సమస్యలు గుర్తించి ప్రాపర్ గా చర్యలు తీసుకునేలా సహకారం అందించాలన్నారు. బాల కార్మికులు, బాల్య వివాహాల విషయంలో రాజీ పడకండి అని తెలిపారు. ఈవ్ టీజింగ్, బహిరంగ మద్యపానంపై దృష్టి పెడితే దాదాపు నేరాలు నియంత్రించిన వారవుతారు అని తెలిపారు. బాల్య వివాహాలు, చైల్డ్ లేబర్, చైల్డ్ డ్రాపవుట్స్ పై మహిళా పోలీసులు దృష్టి పెట్టి నిరోధక చర్యలకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణ, ఎ.హనుమంత, డీఎస్పీలు ఆంథోనప్ప, సీఎం గంగయ్య, యు.నరసింగప్ప, జి.ప్రసాదరెడ్డి, మునిరాజా ( ఏ.ఆర్ ), ట్రైనీ డీఎస్పీ హేమంత్ కుమార్, జిల్లా పోలీసు పరిపాలనాధికారి శంకర్, సూపరింటెండెంట్ శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లాలోని సి.ఐ లు, ఆర్ ఐ లు, డిపిఓ సిబ్బంది, పాల్గొన్నారు.



## నిజాన్ని నిర్భయంగా రాస్తున్న సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**అనంతపురం, మేజర్ న్యూస్ :** తెలుగు రాష్ట్రాలలో అవినీతి ఎక్కడ జరిగిందో అక్కడ నిజాన్ని నిర్భయంగా రాస్తున్నటువంటి నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను ప్రారంభించిన పామిడి తహశీల్దార్ సిబ్బంది సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి ప్రజా నాయకుడు చెన్నకేశవరెడ్డి చేతులు మీదుగా 2024 నూతల క్యాలెండర్ను ప్రారంభించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉంటూ ఎక్కడైతే అవినీతి జరిగిందో అక్కడ ముందుండి ఎవరికి భయపడకుండా నిజాన్ని నిర్భయంగా ప్రజలకు తెలియజేస్తున్నటువంటి సూర్య దినపత్రిక రోజుకి అభివృద్ధి చెందితే మనతోపాటు మన సమస్యలు ప్రజలకు తెలియజేయడానికి ఉన్నటువంటి దినపత్రిక అభివృద్ధి కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పామిడి పోలీస్ సిబ్బంది ప్రజా నాయకుడు కత్రిమల చెన్నకేశవరెడ్డి టీం పాల్గొన్నారు.

## 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమంలో మండల స్థాయిలో క్రికెట్ మ్యాచ్‌లు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల స్థాయి పోటీలలో బెలుగుప్ప మండలంలో క్రికెట్ మ్యాచ్ లు నిర్వహించడం జరిగింది. మన రాష్ట్ర ప్రభుత్వం సీఎం జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బెలుగుప్ప లో స్థానిక క్రికెట్ మైదానంలో క్రికెట్ మ్యాచ్ లు హెూరాహెూరీగా సాగాయిఈ పోటీలలో దుద్దేకుంట, హానిమి రెడ్డిపల్లి, గంగవరం విజయం సాధించి జరిగే పోటీలకు అర్హత సాధించాయి అలాగేవాలీబాల్ పోటీల్లో నరసాపురం గ్రామ జట్టు విజయం సాధించింది. మండల స్థాయిలో క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కోకో కబాడీ పోటీలు మొత్తం 41 మ్యాచ్లు నిర్వహించవలసి ఉందని ఎంపీడీవో రామచంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీలు, వెంకటేష్, శ్రీరాములు, జగదీష్ మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరంలో బ్రిటిష్ వారిపై తిరగబడ్డ వడ్డే ఓబన్న



యాడికి, మేజర్ న్యూస్ : వడ్డెర్ల ఓబన్న జయంతి వేడుకలు గురువారం వడ్డెర్ల సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్థానిక గాంధీ విగ్రహం వద్ద వడ్డెర్ల ఓబన్న చిత్రపటాన్ని ఉంచి ఇందుకు ముఖ్యఅతిథిగా ఏఎస్ఐ వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వడ్డెర సంఘం నాయకులు మాట్లాడుతూ స్వతంత్ర సమరంలో వడ్డెర్ల సంఘం వడ్డే ఓబన్న బ్రిటిష్ వారిపై తిరగబడి పోరాటం చేసిన ఘనత ఓబన్నదన్నారు. అంతేకాక ప్రజల కోసం సేవలు చేశారని వారు కొనియాడారు. అనంతరం ఒక వాహనంలో చిత్రపటం నుంచి పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర్ల సంఘం గౌరవ అధ్యక్షులు వెంకటరమణ, అధ్యక్షులు చిన్న ఆంజనేయులు, నాగరాజు, జనార్ధన్, నాగార్జున, రాము, రాజశేఖర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## చిల్లర అంగడికి నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు



యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక కుంటకట్టలో జీవనాధారం కోసమని ఒక చిన్నపాటి అంగడి పెట్టుకుని జీవనం సాగిస్తున్న సమయంలో బుధవారం అర్ధరాత్రి పెట్రోల్ పోసి అంగడికి నిప్పు పెట్టారు రాత్రి సమయంలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో సంఘటన స్థలానికి చేరుకొని మంటల్ని ఆర్పి లోపే బంకు మొత్తం ఖాళీ అయిపోయిందని మహారాజ్ తెలిపారు. అయితే జరిగిన సంఘటన సిసి ఫుటేజ్ ఆధారంగా నిందితులను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

## వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



యాడికి, మేజర్ న్యూస్ : కమలపాడు రోడ్డులో ఉన్న వృద్ధాశ్రమంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన బత్తుల దేవపుత్ర మనవరాలు ఏంజిల్ మొదటి పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మనవరాలు మీ కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని వృద్ధులు ఏంజెల్ దీవించారు.

## సాహిత్య అకాడమీ సంబరాలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఏలూరు లో నిర్వహించబడిన సాహితీ సంక్రాంతి సంబరాలలో 250 మంది కవులను ప్రత్యేకంగా ఆహ్వానించి సత్కరించారు. సాహితీ అకాడమీ చైర్మన్ పిల్లం గోళ్ళశ్రీలక్ష్మి, బోయిహైమవతి కార్పొరేటర్ శ్రీదేవి చేతుల మీదుగా విశిష్ట కవులను విశిష్ట అతిధులను ప్రత్యేక కవులను గుర్తించి సత్కరించడం నగదు బహుమానాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురముకు చెందిన సింగాడి శోభామణి సాహితీ సేవలను కృషి నా ప్రత్యేకంగా గుర్తించి ప్రశంసా పత్రం జ్ఞాపిక ముఖ్య ఉన్న అతిథుల చేతుల మీదుగా అందుకోవడం చాలా ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

## బిఆర్ అంబేద్కర్ గురుకులంలో... పరిశుభ్రత మెరుగుకు చర్యలు చేపట్టండి : ఉరవకొండ ఎంపీడీవో అమృతరాజ్

ఉరవకొండ, మేజర్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో



విద్యార్థినిలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన పరిశుభ్రత చర్యలు చేపట్టాలని ఉరవకొండ ఎంపీడీవో అమృతరాజు ప్రిన్సిపల్ సునీతకు సూచించారు. గురువారం స్థానిక బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలను ఎంపీడీవో అమృతరాజ్ ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి భక్తుల కోదండరామిరెడ్డి తో కలిసి పరిశీలించారు. గురుకులంలో అపరిశుభ్రతకు తావు లేకుండా పరిశుభ్రతపై నిఘా ఉంచాలని తెలిపారు. పాఠశాలలో పరిసరాలు శుభ్రంగా ఉంటే బాలికలు చదువుపై దృష్టి సారిస్తారని గుర్తు చేశారు. గురుకులంలో డ్రైనేజీ, విద్యుత్తు, మౌలిక వసతులతో పాటు పరిసరాల పరిశుభ్రతను మెరుగుపరిచేందుకు నాడు నేడు, ఎంపీ నిధుల తో పనులు చేపట్టాలని తెలిపారు. పారిశుద్ధంపట్ల ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ హేమలతకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ రాజేష్, సభ్యులు గుర్రం రామాంజనేయులు, విద్యుత్ ఎ ఈ గురుమూర్తి, గురుకులం పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# గెరిల్లా యుద్ధ వీరుడు వడ్డెర ఓబన్న స్ఫూర్తిని కొనసాగిస్తాం

### ఘనంగా స్వాతంత్ర సమరయోధుడు వడ్డెర ఓబన్న జయంతి వేడుకలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : స్వాతంత్ర సమరయోధుడు, గెరిల్లా యుద్ధ వీరుడు వడ్డెర ఓబన్న ఆశయాలను అనుసరిస్తూ ముందుకు సాగుతామని ఉరవకొండ మండల వడ్డెర సంఘం ప్రతినిధులు భీమేష్, గంగాధర్, చిన్న ముష్టూర్ లాలూ స్వామి అన్నారు. గురువారం గెరిల్లా వీరుడు వడ్డెర ఓబన్న జయంతి వేడుకలను సంఘం ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డెర ఓబన్న చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. అనంతరం స్థానిక రోడ్లు భవనాల అతిథి గృహం నుంచి ఉరవకొండ గుంతకల్లు ప్రధాన రహదారి మీదుగా గడియార స్తంభం వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. జై వడ్డెర జై జై వడ్డెర అని పెద్ద ఎత్తున నినదించారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ పట్టణంలో త్వరలోనే స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. వడ్డెర్లకు రాజకీయ ప్రాధాన్యత కల్పించి, వారి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరినట్లు, వెంటనే సమస్యను పరిష్కరించాలని తెలిపారు. వడ్డెర్లకు 50ఏళ్ల వయసు నుంచే సామాజిక భద్రత పింఛను మంజూరు చేయాలని కోరారు. వడ్డెర కులస్తులకు స్థానికంగా కమ్యూనిటీ భవనం ఏర్పాటుకు 30 సెంట్లు ప్రభుత్వ స్థలాన్ని మంజూరు చేయాలని పంచాయతీ వారిని కోరినట్లు తెలిపారు. వడ్డెర ఓబన్న జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలని, వడ్డెర ఫెడరేషన్ ఏర్పాటు చేసి రూ 1000 కోట్లాది నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర్ల సంఘం ప్రతినిధులు వీరన్న, అమరేష్, మోహన్, నాగరాజు పెద్ద ఎత్తున వడ్డెర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వరుసగా 8వ విడత జగనన్న తోడు ఖాతాల్లో జమ

మొదటి పేజీ తరువాయి

రెడ్డి పాల్గొన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, రాష్ట్ర నాటక అకాడమీ చైర్ పర్సన్ సిహెచ్. ప్రమీల, ఆర్టీసీ జోనల్ చైర్ పర్సన్ మంజుల, నగర పాలక సంస్థ మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, సిడబ్ల్యూసి చైర్ పర్సన్ మేడా రామలక్ష్మి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ ఉమాదేవి, జిల్లా మైనారిటీ చైర్ పర్సన్ సైఫుల్ల, మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ ఫయాజ్, డీఆర్డీఏ పిడి నరసింహారెడ్డి, మెప్మా పిడి విజయలక్ష్మి, ఎల్డిఎం సత్యరాజ్, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరుసగా 8వ విడత జగనన్న తోడు పథకం కింద మొత్తం 18,598 మంది లబ్ధిదారులకు 19 కోట్ల 67 లక్షల 81 వేల రూపాయల రుణాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అందులో గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి 12,309 మంది లబ్ధిదారులకు రూ.13.02 కోట్లు, పట్టణ ప్రాంతాలకు సంబంధించి 6,289 మంది లబ్ధిదారులకు 6.65 కోట్ల రూపాయలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఈ విడత చెల్లించాల్సిన 22,803 మంది లబ్ధిదారులకు రూ.59.45 లక్షల వడ్డీ రీయింబర్స్‌మెంట్ పంపిణీ చేశామన్నారు. అందులో గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి 14,978 మంది లబ్ధిదారులకు రూ.39.05 లక్షలు, పట్టణ ప్రాంతాలకు సంబంధించి 7,825 మంది లబ్ధిదారులకు రూ.20.40 లక్షల వడ్డీ రీయింబర్స్‌మెంట్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. జగనన్న తోడు పథకం కింద లబ్ధి పొందిన లబ్ధిదారులు అందరు అన్ని విధాల అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతోందని, ప్రతి నెలలో మూడు, నాలుగు పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతోందని తెలిపారు. అనంతపురం పట్టణానికి చెందిన లబ్ధిదారురాలు లక్ష్మీదేవి రాష్ట్ర ముఖ్యమంత్రితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. తాను పూల వ్యాపారం, టైలరింగ్ చేస్తున్నారని, తన భర్త మెకానిక్ గా పని చేస్తున్నారని, 2019 కరోనా సమయంలో వ్యాపారాలు లేక తాము చాలా ఇబ్బంది పడ్డామన్నారు. అలాంటి సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సచివాలయ, వాలంటరీ వ్యవస్థ మమ్మల్ని ఎంతగానో ఆదుకుందని, సచివాలయ ఉద్యోగులు తమ ఇంటి వద్దకు వచ్చి జగనన్న తోడు పథకం కింద 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని, దరఖాస్తు చేసుకోమని చెప్పి తమ చేత దరఖాస్తు చేయించారని, దాంతో పదివేల రూపాయలు తమ బ్యాంకు అకౌంట్ లో పడ్డాయన్నారు. తర్వాత ఇబ్బంది లేకుండా తాము వ్యాపారం చేసుకోగలిగామన్నారు. అలాగే వాలంటీర్ వచ్చి తాము తిరిగి చెల్లించిన డబ్బుకి వడ్డీ తిరిగి వస్తుందని చెప్పారని, అలాగే వడ్డీని తిరిగి పొందుతున్నామన్నారు. దేశంలో వడ్డీ డబ్బులు వెనక్కి ఇవ్వడం ఎక్కడా లేదన్నారు. తాను మహిళా సంఘంలో సభ్యురాలుగా ఉన్నారని, ఆసరా, 0 వడ్డీ కింద లబ్ధి కలిగిందని తెలిపారు. తనకు వైఎస్సార్ చేయూత కింద 18,750 రూపాయల చొప్పున 3 విడతలు లబ్ధి కలిగిందన్నారు. తన కోడలు గర్భవతిగా ఉన్న సమయంలో ప్రసవానికి ప్రైవేట్ ఆస్పత్రిలో చేరగా సిజేరియన్ ఆపరేషన్ కోసం 1.50 లక్షల రూపాయలు ఖర్చవుతుందని తెలిపారని, అయితే ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా ఆపరేషన్ చేశారని, ఐదు వేల రూపాయల ఖర్చులు కూడా ఇచ్చి పంపించారన్నారు. మా అమ్మకు 80 ఏళ్ళు కాగా, గతంలో పింఛన్ కోసం ఐదు రోజులు ఎదురు చూసే పరిస్థితులు ఉండేవని, కానీ ఇప్పుడు ఇంటి వద్దకే వాలంటీర్ ఉదయమే వచ్చి మా అమ్మ చేతిలో పింఛన్ డబ్బులు పెడుతున్నారన్నారు. చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కులం, మతం, రాజకీయం చూడకుండా అన్ని రకాల సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. మాకు చిరు వ్యాపారస్తులు అనే గుర్తింపు కార్డు ఇచ్చారని, సీఎం ఇచ్చిన ప్రోత్సాహంతో మా ఆయనకు, మా కుటుంబానికి తోడుగా ఉంటున్నానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాబోయే కాలంలో కూడా మీరే ఉండాలన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ నిరుపేదలైన చిరు వ్యాపారులు, హస్త కళాకారులు, సాంప్రదాయ చేతి వృత్తుల వారికి రోజు వారీ పెట్టుబడి ఖర్చుల కోసం వడ్డీ వ్యాపారుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి లేకుండా వారి పరిస్థితి మార్చాలన్న సమున్నత లక్ష్యంతో అర్హులైన ప్రతి ఒక్కరికి ఏటా 10 వేల రూపాయల చొప్పున వడ్డీ లేని ఋణాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి అందిచడం చాలా హర్షనీయమన్నారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్పర్సన్, తదితరులు లబ్ధిదారులకు జగనన్న తోడు పథకం కింద మెగా చెక్ ను అందించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు తమ అభిప్రాయం తెలియజేశారు.

### అంగన్వాడి కార్యకర్తల సమస్యలపై తహశీల్దారుకు వినతి పత్రం అందజేసిన హరిత దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు మోహన్ నాయక్

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : అంగన్ వాడీలపై ఎస్మా చట్టం జీవో నెంబర్ రెండు ను ఉపసంహరించుకోవాలని, అలాగే అంగన్ వాడీలు వేతనాలు పెంపుదలచేసి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గురువారం హరిత దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు మోహన్‌నాయక్ తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టం జీవో నెంబర్ రెండు ను విధించడాని తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే రద్దు చేయాలని, ఎస్మా ప్రయోగించడం దుర్మార్గమైన చర్య అని అత్యవసర సేవలు నిర్వహించే ఉద్యోగాలపై విధించే ఎస్మా చట్టాన్ని అంగన్ వాడీలపై విధించడం దుర్మార్గమని అంగన్ వాడీలు కోరుతున్నాది గొంతమ్మ కోర్కెలు కాదని గతంలో ఇచ్చిన వాగ్దానాలనే అమలు చేయాలని కోరుతున్నారన్నారు. జగన్ ప్రభుత్వము ఇప్పటికైనా ప్రజల, ఉద్యోగుల, రైతుల ఆకాంక్షల



మేరకు పరిపాలన కొనసాగించాలని లేకుంటే రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలు బుద్ధి చెప్తారని తెలంగాణ కంటే 1000రుపాయలు అధికంగా జీతాలు పెంచి అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం 26వేల రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని, అంగన్ వాడీలకు ఈయస్ ఐ ఫియఫ్ అమలు చేసి పెన్షన్ స్కీమ్ కల్పించాలని డిమాండ్లతో డిప్యూటీ తహసిల్దార్ హుస్సేన్ పీరాకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యవతి, వరలక్ష్మీ, మహాలక్ష్మి, చంద్రకళ, భార్గవి, అశ్విని, రేష్మా, సావిత్రి భాయి, పల్లవి, అనుపల్లవి, అంజలి దేవి, పాల్లోన్నారు.



# నూతన అనస్తీషియా విధానం ద్వారా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్యం

## విజయవంతంగా పూర్తి చేసిన వైద్యులు

## అభినందించిన సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వైద్యులు నూతన అనస్తీసియా విధానం ద్వారా వైద్య సేవలను చేసి రోగికి వైద్యాన్ని అందించారు. ఈ సంఘటనకు సంబంధించి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు గురువారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. వెంకటేష్ నాయక్ అనే వ్యక్తి గత పది రోజుల క్రితం విద్యుత్ షాక్ కు గురయ్యాడు. దీంతో అతనిని వైద్య సేవల నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి అతని పరిస్థితి విషమంగా ఉందని సాధారణ అనస్తీసియా ద్వారా వైద్యం అందించడం కష్టతరమని గుర్తించారు. దీంతో అనస్తిష్య విభాగం హెచ్ వో డి డాక్టర్ నవీన్ కుమార్, జనరల్ సర్జరీ విభాగం హెచ్ ఓ డి డాక్టర్ రామస్వామి నాయక్ ల నేతృత్వంలో రోగికి మెరుగైన వైద్యాన్ని ఈనెల 5వ తేదీన శస్త్ర చికిత్సతో అందించారు. దీంతో అతనిని గురువారం డిశ్చార్జ్ చేశారు. మెరుగైన వైద్య చికిత్సలను అందించి రోగికి వైద్యాన్ని అందించిన వైద్యులను ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రత్యేకంగా అభినందించారు.

## గ్రామీణ ప్రాంత క్రీడాభివృద్ధి కోసం ఆడుదాం ఆంధ్ర - ఎంపీ



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలలోని యువతీ, యువకుల్లో క్రీడా ప్రతిభను బయటకు తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించిందని, అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య పేర్కొన్నారు. మండల కేంద్రమైన కుందుర్పి లో గురువారం పలు వైసిపి నాయకుల కుటుంబాలను సందర్శించిన అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్ లో జరుగుతున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ఎంపీ సందర్శించారు. పలు ఆటలను సందర్శన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేటి కంప్యూటర్ సమాజంలో గ్రామీణ ప్రాంతాల్లోని యువత లో క్రీడాపోటీలు తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఆడదాం ఆంధ్ర పోటీలు సద్వినియోగం చేసుకోవడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనరసింహా స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## రూ.25వేలు ఆర్థిక సాయం చేసిన గుంతకల్లు ఎమ్మెల్యే వైవిఆర్



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** పులగుటపల్లి పెద్దతండ గ్రామానికి చెందిన గిరిజన కార్య కర్త అయిన చిన్న స్వామి నాయక్ వారి కుమారుడు చదువు కోసం వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోతే ఆ గ్రామానికి గడపగడప కార్యక్రమానికి ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి వెళ్లినప్పుడు వారి కుటుంబానికి భరోసా ఇవ్వడం జరిగింది. గురువారం క్యాంపు కార్యాలయం నందు ఆ గ్రామ వైఎస్ఆర్సిపి నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి ఆర్థిక సాయం చేయడంతో ఆ గ్రామం తరపున ఎమ్మెల్యే వైవిఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ గోవింద నాయక్, గ్రామ సర్పంచ్ వెంకటేష్ నాయక్, మాజీ సర్పంచ్ వెంకటేశ్నాయక్, వైస్ సర్పంచి గోపాల్ నాయక్, సచివాలయ కన్వీనర్ లక్ష్మనాయక్, వార్డ్ మెంబర్ రాజబాబు నాయక్, డీలర్ రామాంజనేయ తదితరులు స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొనడం జరిగింది.

## రైల్వే ఉద్యోగుల నిరాహార దీక్ష శిబిరానికి సంఘీభావం తెలిపిన డాక్టర్ పత్తి హిమబిందు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని రైల్వే డిఆర్ఎం ఆఫీస్ ఎదుట ఎస్ సి ఆర్ ఎం యు ఆధ్వర్యంలో కొత్త పెన్షన్ స్కీం వద్దు పాత పెన్షన్ స్కీం నే కొనసాగించాలని జరుగుతున్న రైల్వే ఉద్యోగుల నిరాహార దీక్ష శిబిరాన్ని అనంతపురం టిడిపి డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు సందర్శించి వారి ధర్నా కు సంఘీభావం తెలిపారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :**

అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం - 2024 లో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2023 డిసెంబర్ 9వ తేదీ వరకు ఫారం-6 క్లెయిమ్స్ 135684 రాగా వాటిలో 118633 క్లెయిమ్స్ ను ఆమోదించడం జరిగినది, 17047 క్లెయిమ్స్ ను అనర్హత కారణములు (18 సంవత్సరములు నిండకపోవడం, డబల్ ఎంట్రీలు మరియు సరైన నివాస చిరునామా ధ్రువపత్రములు లేకపోవడం) దృష్ట్యా తిరస్కరించడం జరిగినది ఫారం-7 క్లెయిమ్స్ 117825 రాగా వాటిలో 86775 క్లెయిమ్స్ ను ఆమోదించడం జరిగినది, 30974 క్లెయిమ్స్ ను సరైన ఆధారములు (మరణ ధృవీకరణ పత్రములు, డబల్ దరఖాస్తులు) లేకపోవడంతో తిరస్కరించడం జరిగినది. ఫారం-8 క్లెయిమ్స్ 127750 రాగా వాటిలో 120858 క్లెయిమ్స్ ను ఆమోదించడం జరిగినది, 6888 క్లెయిమ్స్ ను సరైన ధ్రువ పత్రములు లేనందున తిరస్కరించడం జరిగినది. 2023 డిసెంబర్ 9వ తేదీ వరకు వచ్చిన అన్ని క్లెయిమ్స్ విచారణ చేసి పరిష్కరించడం జరుగుతుందన్నారు.

ఈనెల 12వ తేదీకి ఎన్నికల వెబ్ సైట్ ఫ్రీజ్ కావడం జరుగుతుందని, చేర్పులు, తొలగింపులు, అన్ని క్రైమ్లను స్వీకరణ క్లోజ్ చేయడం జరుగుతుందని, ఈనెల 22వ తేదీన తుది ఓటర్ల జాబితా విడుదల చేయడం జరుగుతుందన్నారు. 'ఓ' మరియు జంక్ క్యారెక్టర్స్ ఇంటి నెంబర్ గా గల కేసులను మరియు ఒకే ఇంటి నంబరు పై 10 కంటే ఎక్కువ ఓటర్లు గల వాటిని అన్నిటిని పరిష్కరించామని తెలియజేసారు. రాజకీయ పార్టీల నుంచి వచ్చిన అన్ని ఫిర్యాదులను విచారణ చేసి పరిష్కరించడం జరిగిందని, వాటికి సంబంధించిన నివేదికలన్నీ ఎన్నికల కమిషన్ కి అందజేయడం జరిగిందన్నారు అలాగే ఆ విచారణ నివేదికలను ఫిర్యాదు చేసిన వారికి కూడా అందచేయడం జరిగిందన్నారు. జిల్లా కు సంబంధించి 18857 పి.ఎస్.ఇ.ఎస్ రాగా వాటిలో 17163 పరిష్కరించడం జరిగిందన్నారు 1694 పెండింగ్ లో ఉన్నాయి డి.ఎస్.ఇ.ఎస్ 3096 రాగా వాటిలో 2905 పరిష్కరించడం జరిగిందన్నారు 191 పెండింగ్ లో ఉన్నాయి మరియు పెండింగ్ లో ఉన్న వాటినన్నిటిని రేపటి లోగా పూర్తి చేస్తామని తెలియజేసారు.

01.01.2024 నాటికి 18 సంవత్సరాలు పూర్తి అయిన వారు ఓటు హక్కు కొరకు నామినేషన్ కు 10 రోజుల ముందు వరకు అప్లై చేసుకునే అవకాశం ఉందని తెలిపారు.

పోలింగ్ స్టేషన్ ల రేషనలైజేషన్ కు సంబంధించి జిల్లాలో కొత్తగా 23 పోలింగ్ స్టేషన్ లు ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు చేయడం జరిగిందన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ లో 1,500 మంది ఓటర్లకు మించి ఉండకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వికలాంగుల ఓటర్లకు ఇంటిలోనే ఓటు వేసేలా అవకాశం కల్పించడం జరుగుతుందని, 80 ఏళ్ళు పైబడిన వారికి కూడా ఇంటి నుంచి ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు అందించిన ఫిర్యాదులకు సంబంధించి ప్రతి ఒక్క ఫిర్యాదును విచారణ చేసి అన్ని రకాల నివేదికలు తీసుకుని పరిష్కరించడం జరిగిందన్నారు. ఇందులో ఎన్నికల కమిషన్ సూచనలు ఖచ్చితంగా అమలు చేశామన్నారు. స్వీప్ యాక్టివిటీలో భాగంగా ఓటు వేసే విధానంపై, ఈవిఎంలపై అవగాహన నిర్వహిస్తున్నామన్నారు. పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ శాతం పెంచేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు.

ఈ సమావేశంలో డిఆర్ఓ గాయత్రీ దేవి, వైఎస్ఆర్సిపి ప్రతినిధి శ్రీనివాసులు, సిపిఐ ప్రతినిధి బాల రంగయ్య, కాంగ్రెస్ ప్రతినిధి ఎంఎండి.ఇమామ్, టిడిపి ప్రతినిధి చెరుకుతోట పవన్ కుమార్, బిజెపి ప్రతినిధి శ్యాంసుందర్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి మసూద్ వలి పాల్గొన్నారు.

# జగన్ మాట ఇచ్చాడు అంటే నిలబెట్టుకుంటాడు..



మొదటి పేజీ తరువాయి

ఎంపీ స్థానానికి బోయ శాంతమ్మలను వైసిపి తరపున నియమించామని వారిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే ,ఎంపీ అభ్యర్థులు మహిళలు కావడం పురం చరిత్రలోనే మొట్టమొదటిసారి అన్నారు. అదేవిధంగా పలువురు వైసిపి నాయకులు మాట్లాడుతూ హిందూపురంలో తెలుగుదేశం కంచుకోట కావడానికి వారి బలం కారణము కాదని, మా బలహీనతలే కారణమని, వారిని ప్రజలు ఎప్పుడో బహిష్కరించాలని మాలో ఉన్న గ్రూప్ తగాదాలే ఇందుకు కారణమని వారు ఎప్పుడు గెలిచినా 5 శాతం ఓట్లతో గెలుస్తున్నారు. ఇప్పుడు మంత్రి స్వయంగా రావటంతో అన్ని వర్గాలు కలిసికట్టుగా పనిచేసి వైసీపీ జెండా ఎగరవేయడమే మా దేవమన్నారు. ఇప్పుడున్న ఎమ్మెల్యే బాలకృష్ణను హిందూపురం నుండి ఓడించి ఇంటికి పంపుతామని ఆయన సినిమాలకే పరిమితం అవుతారన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆగ్రోస్ చైర్మన్ నవీన్ నిశ్చల్, అనంతపురం,చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్లు బోయగిరిజమ్మ, శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, పార్టీ పరిశీలకులు రెడ్డి ఈశ్వర్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, వైయస్సార్సీపి నాయకురాలు కొండూరు వేణుగోపాల్ రెడ్డి, మధుమతి రెడ్డి,రెడ్డి జేఏసీ చైర్మన్ జనార్దన్ రెడ్డి, ఎంపీపీ వెంకటరత్నమ్మ ,జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి, మండల కన్వీనర్ నారాయణస్వామి, వైస్ ఎంపీపీలు అంజన్ రెడ్డి,లీలావతి, సర్పంచులు వసుంధర, నాగేంద్రబాబు,మంజునాథ్, పులమతి అశ్వర్థ నారాయణ,ఎంపీటీసీ సభ్యులు భాగ్యమ్మ,అశ్వతప్ప,వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి,జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యుడు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి,కాంట్రాక్టర్ నారాయణస్వామి,సింగల్ విండో అధ్యక్షుడు రమేష్ రెడ్డి, శంకర్ రెడ్డి,జెకె ప్రభాకర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







# ప్రశాంతి నిలయంలో ఆకట్టుకున్న విద్యార్థుల క్రీడా సంబరాలు..

మొదటి పేజీ తరువాయి

ఈ క్రీడా సంబరాలలో ప్రశాంతి నిలయం క్యాంపస్ తో పాటు అనంతపురం, బృందావన్, ముద్దనహళ్లి క్యాంపస్ లకు చెందిన దాదాపు 3,000 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. అన్ని క్యాంపస్ లకు చెందిన విద్యార్థులు ఉదయం 8 గంటలకు మార్చ్ ఫస్ట్ నిర్వహించారు. అనంతరం స్టేడియంలో సత్యసాయి విద్యార్థిని విద్యార్థులు పలు క్రీడా విన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సత్యసాయి విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శనను తిలకించడానికి విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పుట్టపర్తి మరియు పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు స్టేడియం కు పెద్ద సంఖ్యలో విచ్చేశారు. క్రీడా సంబరాలను తిలకించడానికి ప్రజలు పెద్ద సంఖ్యలో విచ్చేయడంతో హిల్ వ్యూ స్టేడియం కిటకిటలాడింది. ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యార్థిని విద్యార్థులు పలు రకాల విన్యాసాలను నిర్వహించగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు తో పాటు పలువురు అధికారులు ప్రదర్శనలను తిలకించారు. తిరిగి సాయంత్రం నాలుగు గంటల నుంచి ఏడు గంటల వరకు బాణాసంచా పేలుళ్లతో, సాంస్కృతిక ప్రదర్శనలతో స్టేడియం హోరెత్తింది.

## విధుల్లో మంచి పనితీరు కనపరిచిన పోలీసులకు పురస్కారాలు

### – జిల్లా ఎస్పీ చేతుల మీదుగా 74 మందికి ప్రశంసా పత్రాలు అందజేత

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :



ప్రజల మాన,ధన, ప్రాణాలను రక్షించడంలో గత నెల ఉత్తమ సేవలు అందించిన జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బందిని మరియు గ్రామ మహిళా పోలీసులను ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ అభినందిస్తూ గురువారం ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రజలు పోగొట్టుకున్న సొత్తును రికవరీ చేసి దొంగలను అరెస్టు చేయడంతో పాటు జవాబుదారీగా సదరు సొమ్మును బాధిత ప్రజలకు అందజేయడం... అనంతపురంలో గత నెల జరిగిన భారీ చోరీ కేసును ఛేదించి రూ. 46.55 లక్షలు రికవరీ చేయడంతో పాటు నలుగుర్ని అరెస్టు చేయడం... సిసిటిఎన్ఎస్ లో ప్రాపర్ గా వివరాలు అప్ డేట్ చేయడం...సుమారు 80 కేసుల్లో నిందితుడైన అంతర్రాష్ట్ర దొంగను అరెస్టు చేయడం... ఫ్యాక్షన్ గ్రామాల్లో తరుచూ సందర్శించి ముందస్తు చర్యలతో ప్రశాంతత కొనసాగించడం... ఇలా వివిధ రకాల విధులలో ఉత్తమ సేవలు అందించిన 74 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో అదనపుఎస్పీలు ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, హనుమంతు ( ఏ.ఆర్ ),డీఎస్పీలు ఆంథోనప్ప, బి.శ్రీనివాసులు, సి.ఎం గంగయ్య, యు.నరసింగప్ప, జి.ప్రసాదరెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజా, ట్రైనీ డీఎస్పీ హేమంత్ కుమార్, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలన అధికారి శంకర్, లీగల్ అడ్వైజర్ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లాలోని సి.ఐ లు, ఎస్సైలు, మహిళా పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాస రచన విభాగపు పోటీలలో శ్రీ చైతన్య విద్యార్థుల విజయభేరి..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :



ప్రపంచం డైబెటీస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేణు గోపాల్ రెడ్డి డైబెటిక్ స్పెషాలిటీ హాస్పెటల్ వారు నిర్వహించిన వ్యాస రచన పోటీలలో శ్రీ చైతన్య విద్యార్థులు పాల్గొని అత్యధిక బహుమతులు గెలుచుకున్నారని చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి తెలియచేసారు. స్థానిక కమ్మభవన్ సమీపంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రపంచ డైబెటీస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులలో డైబెటీస్ వ్యాధి మీద అవగాహనా కలిపించడం కోసం ఇలాంటి వ్యాసరచన పోటీలు నిర్వహించడం అభినందించ విషయమన్నారు. విద్యార్థులు ఎంతో కష్టపడి తమ నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకుంటూ సమాజానికి ఉపయోగపడే సమాచారాన్ని వ్యాసరచన పోటీల ద్వారా కల్పిస్తూ ఈ వ్యాధి దరిచేరకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, ఎటువంటి ఆహార నియమాలు పాటించాలో తెలియచేయడం హర్షించ దగ్గ విషయం అని అన్నారు ఈ వ్యాస రచన పోటిలలో అనంతపురం జోన్లో ఉన్న అన్ని శ్రీ చైతన్య పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొని మొదటి టాపర్ 51మంది, రెండవ టాపర్గా 50 మంది విద్యార్థుల, మూడోవా టాపర్గా 49 మంది విద్యార్థులు మొతంగా మూడు కేటగిరిలలో కలిపి 150 మంది విద్యార్థులు ఎంపిక అవ్వడం గర్వించదగ్గ దగ్గ విషయం అన్నారు ఈ సందర్భంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకి, ఉపాధ్యాయులకి, వి జి ఆర్ ఫౌండేషన్ వారికీ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, డీన్లు, కోఆర్డినేటర్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్నకు టిడిపి నాయకుల నివాళులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :



వడ్డెరల ముద్దుబిడ్డ, స్వాతంత్ర సమర యోధుడు తెల్ల దొరల తో ప్రాణాలకు తెగించి పోరాడిన వీరుడు వడ్డే ఓబన్న జయంతినీ గురువారం టిడిపి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డే ఓబన్న చిత్రపటానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో వడ్డే ఓబన్న విరోచితంగా పోరాడారని కొనియాడారు. ఈ కార్యక్రమంలోఆత్మకూరు మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడిపూటి నారాయణస్వామి, నియోజకవర్గ బీసీ సెల్ నాయకులు రాజా రమేష్, మండల తెలుగు యువత అధ్యక్షులు అంకె ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు



తాడిపత్రి మేజర్ న్యూస్: భారత చైతన్య యోజన పార్టీ ఆధ్వర్యంలో బుధవారం అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ అధ్యక్షతన జరిగిన రాయలసీమ సింహ గర్జన భారీ బహిరంగ సభ కు తాడిపత్రి నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చి విజయవంతం చేసిన బీసీవై నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా ప్రతి ఒక్కరికి జిల్లా సమన్వయ సారథి డాకరాజు యాదవ్ గురువారం ధన్యవాదాలు తెలియజేశారు.

# తెదేపా అధికారంలోకి రావడం ఖాయం

### – మూడు నెలల పాటు కష్టపడి పనిచేయండి
### – తెదేపాలో క్యూ కడుతున్న వలసలు
### – కందికుంట సమక్షంలో తెదేపాలోకి చేరిక



కదిరి, మేజర్న్యూస్ : వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఖాయమని, మూడు నెలలు పాటు ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుల్లా పనిచేసి పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు, వైసీపీ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని నాయకులు కదిరి నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది తెలుగుదేశం పార్టీలోకి వైసీపీ పార్టీ నుంచి పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు పార్టీని వీడి తెదేపాలోకి క్యూ కడుతున్నారు. ఇప్పటికే తలుపుల మండలానికి చెందిన సర్పంచ్లు, వార్డు మెంబర్లు, నాయకులు పెద్ద ఎత్తున పార్టీని కదిరి నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ కందికుంట సమక్షంలో పార్టీలోకి చేరడం జరిగింది. గురువారం తలుపుల మండలంలోని పులిగుండ్ల పల్లి, ఉడమలకుర్తి పంచాయతీలోని సోమలవాండ్లపల్లిలకు చెందిన 25 కుటుంబాల వారు వైసీపీని గురువారం ఇన్చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో తెదేపాలోకి చేరారు. పార్టీలోకి కార్యకర్తలకు టిడిపి ఇన్చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ కండువాలి వేసి ఆహ్వానించారు. తలుపుల మండలంలో తెదేపా కంచుకోట మళ్లీ మారుతోందని, రానున్న ఎన్నికలలో తెదేపాకు అత్యధిక మెజార్టీ వచ్చేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. నియోజకవర్గంలో రానున్న రోజులలో వైసీపీ పార్టీ ఖాళీ కావడం ఖాయమని, ప్రజలు మనపై పెట్టుకొన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా.. నమ్మకాన్ని నిలబెట్టుకొంటామని తెలిపారు. మార్కండేయ, వీర కొండయ్య , పాపయ్య, జీవన్, వెంకటేష్ , కృష్ణ, వెంకటరమణ, రామచంద్ర, రాజగోపాల్, గంగిశెట్టి, సుబ్బయ్య, రమణ, రామసుబ్బమ్మ , పద్మావతి నారాయణమ్మ ఉన్నారు. కార్యక్రమంలో తలుపుల కన్వీనర్ ముబారక్, మేడా శంకర్, విశ్వనాథరెడ్డి, రాజారెడ్డి, రమణ, బాబ్జాన్, బాషా, వెంకటేష్, జయచంద్ర, ఆంజి, బాబు పాల్గొన్నారు.

## సోమనాథ్నగర్ కాలనీ వాసులకు వరద సహాయం ఏదీ?

### – జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో–ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : వరదల సమయంలో నగరంలోని 49వ డివిజన్లో నీ సోమనాథ్ నగర్ కాలనీ వాసులకు వరద సాయం రూ.2వేలు అందిస్తామని వైసీపీ ప్రభుత్వం హామీ ఇచ్చి ఇంతవరకు ఒక రూపాయి కూడా ఇవ్వలేదని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత మండిపడ్డారు. గురువారం ఆమె మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా ఆరవ రోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గం లోని స్థానిక 47 వ డివిజన్ సోమనాథ్ నగర్ లో పర్యటించి అక్కడ సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చి దాదాపు ఐదు సంవత్సరాలు పూర్తి కావస్తున్న సోమనాథ్ నగర్ లో అభివృద్ధి ఏమి జరగలేదని ఇక్కడ పరిస్థితిని చూస్తే తెలుస్తుందని రోడ్డు మురుగు కాలువల నిర్మాణం జరగక స్థానిక ప్రజలు వారి ఇళ్లలోకి వెళ్లడానికి కూడా దారి సరిగా లేక ఇల్లు ఖాళీ చేసి వెళ్లే పరిస్థితులు దాపరించాయని కాస్త వర్షానికే మురుగునీటి కాలువలు లేక వర్షపు నీరు మా ఇళ్లల్లోకి చేరి ప్రాణభయంతో బతకాల్సి వస్తుందని ఇక్కడ స్థానిక కార్పొరేటర్ కి పలుమార్లు వారి సమస్యను విన్నవించుకున్న పట్టించుకోలేదని అంటూ వరదలు వచ్చినప్పుడు జగన్మోహన్ రెడ్డి ఇస్తానన్న రెండు వేల రూపాయల ఆర్థిక సహాయం కూడా ఇంతవరకు వారికి అందలేదని ప్రజలు వాపోయారని అంటూ ప్రజలు ఈ విషయాలన్నింటినీ గమనించి జనసేన టిడిపి ప్రభుత్వ స్థాపనకు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వీర మహిళలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబాదేవి జాతర మహోత్సవం..

రొళ్ల, మేజర్ న్యూస్ : ఉత్తర కర్ణాటక రాష్ట్రములోని రాయచురు జిల్లా సిందనూర్ తాలూకా సోమలపుర గ్రామం లో వెలసిన సుప్రసిద్ధమైన అంబా దేవి జాతర మహోత్సవం ఈనెల 25 నుండి 28 వరకు అంగరంగ వైభవంగా జరగనుంది. సంబంధిత జాతర ఉత్సవం కరపత్రాన్ని భక్తులు విడుదల చేశారు.25న రథోత్సవం, 28న కుంభోత్సవం కార్యక్రమం ఉత్సవాలు ఉంటాయని ఆలయ కమిటీ కార్యనిర్వాహణ అధికారి అరుణ్ దేశాయి కర పత్రములో పేర్కొన్నారు. ఈ జాతర ఉత్సవంలో కర్ణాటక నుంచే కాక మడకశిర నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో పాల్గొంటారు. ఈ జాతరకు వచ్చే భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని దేవాదాయ శాఖ వారు పాల్గొనే భక్తులకు కొన్ని నిబంధనలు అమలు చేశారు. మద్యం, మాంసం మత్తు పానీయలకి దూరంగా ఉండాలని జంతు బలులు చేసే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆదేశాలను కరపత్రంలో పేర్కొన్నారు.



## రాష్ట్ర నాయీ బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్గా యల్లనూరు ప్రసాద్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెం ట్ కార్పొరేషన్ డైరెక్టర్ గాఎల్లనూరు ప్రసాద్ నియమితులయ్యారు. గురువారం విజయవాడలో రాష్ట్ర నాయీ బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ తొండ మల్లు పుల్లయ్య చేతుల మీదుగా ప్రసాద్ నియామక ఉత్తర్వులు అందుకున్నారు. తనకు ఏ అవకాశం కల్పించిన అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పుల్లయ్య, వైసిపి జిల్లా అధ్యక్షులు పైల నరసింహయ్య, జిల్లా ఇన్చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాయీ బ్రాహ్మణులకు వైసీపీలో సముచిత స్థానం ఉందని, పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి సరైన సమయంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సరైన గుర్తింపు ఇస్తారన్నారు. నాయీ బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధిచేశాం..మరోమారు ఆదరించండి

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని చేసిన అభివృద్ధిని గుర్తించి రాష్ట్ర ప్రజలు మరోమారు ఆశీర్వదించాలని రాష్ట్ర శిశుసంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ భర్త చరణ్ రెడ్డి అన్నారు. ఇటీవల వైకాపా అధిష్టానం పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జ్‌గా మంత్రి ఉషశ్రీని ప్రకటించడం జరిగింది. దీనిలో భాగంగా వారు మండలంలోని నాయకులు, కార్యకర్తలు ప్రజలు పరిచయం చేసుకొని మండల పర్యటనను చేపట్టడం జరిగింది. గురువారం మండల పరిధిలోని కొలిమిపల్లి, కొలిమిపల్లి తాండా, గుంటి పల్లి, గుంటిపల్లి తాండా, వానవోలులో పర్యటించడం జరిగింది. తొలుత వానవోలు సమీపంలోని రంగనాథస్వామి ఆలయంలో విశేష పూజలను నిర్వహించారు. అనంతరం గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను నేరుగా ప్రజల ముంగిటనే అందజేస్తున్నా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని అలాగే అభివృద్ధిలో కూడా ఎక్కడ కుటుంపడకుండా రాజీలేని పోరాటం చేస్తున్నారని, ఆయనను ప్రజలు మరోమారు ఆశీర్వదించి రాష్ట్రానికి ముఖ్యమంత్రి చేయడానికి, ఉషశ్రీ చరణ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రమీలనరసింహమూర్తి, జడ్పిటిసి జయరాంనాయక్, మండల కన్వీనర్ లక్ష్మినరసప్ప, గోరంట్ల పట్టణ అధ్యక్షుడు ధనుంజయరెడ్డి,



సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, గోరంట్ల సర్పంచ్ సరోజా నాగేనాయక్, గంపల వెంకటరమణారెడ్డి, సింగల్‌విండో ప్రసిడెంట్లు, రఘురామిరెడ్డి, శంకర్‌రెడ్డి, రాజేం ద్రప్రసాద్, బైపురెడ్డి, మాజీ సర్పంచ్ పయ్యాల శివారెడ్డి, ఉప సర్పంచ్ రాజారెడ్డి, వైస్ ఎంపిపి నాగభూషణ్‌రెడ్డి, అగ్రిచైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, సుధాకర్‌రెడ్డి, బైరెడ్డి, సర్పంచులు రామాం జినేయులు, గంగప్ప, ప్రభాకర్‌రావు, వాసునాయక్, గంగంపల్లి నాగభూషణ్‌రెడ్డి, తూటాల హరీశ్, జయచంద్రారెడ్డి, రంగారెడ్డి, స్తానిక నాయకులతో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

# ఓటు నమోదును సద్వినియోగం చేసుకోవాలి

**- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు అందరూ కూడా ఓటు హక్కును తప్పనిసరిగా పొందాలని, ఓటు హక్కు మీ జన్మ హక్కు అని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వ ఎన్నికల అధికారులు ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని బిఎల్వోలు సంబంధిత అధికారులు ఓటు ప్రక్రియ దిశలో నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే సంక్రాంతి పండుగకు వచ్చు మీ కుటుంబంలోని కుమారులు, కుమార్తెలు, ఉద్యోగరీత్యా వేరే చోట ఉన్నవారు తమ తమ ఇళ్లకు వస్తారని, ఈ పండుగను దృష్టిలో ఉంచుకొని 18 సంవత్సరాలు నిండిన వారందరూ కూడా తప్పనిసరిగా ఓటు హక్కును పొంది,నమోదు చేసుకోవాలని తెలిపారు. ఓటు హక్కు అనేది ఒక ఆయుధం లాంటిదని, ఓటు హక్కు సద్వినియోగంతోనే మన రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో నడిపే అవకాశం ఉందని తెలిపారు. ఓటు లేని వారు ఫారం-6 ద్వారా నమోదు చేసుకోవాలని, చేర్పులు, తొలగింపులు, బదిలీలు లాంటివి బిఎల్ఓ ల వద్ద, తాసిల్దార్ కార్యాలయం వద్ద ఫారం-7, 8లలో భర్తీ చేసి తమ ఓటు హక్కును పదిలంగా ఉంచుకోవాలని తెలిపారు. మీ ఓటు విషయములో ఏదేని తప్పులు గాని, పొరపాట్లు కానీ జరిగి ఉన్నయెడల తహసిల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. కావున ఈ ఓటు నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని, ఎన్నికల్లో తమ ఓటును వేయాలని తెలిపారు

# బీసీ పునాదుల మీద పుట్టిన పార్టీ తెలుగుదేశం

**- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ**

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణ కేంద్రంలోని కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ మాట్లాడుతూ బీసీ యువత భవిష్యత్తు ను వైసిపి నిర్వీర్యం చేస్తుందని, వైస్సార్సీపీ ప్రభుత్వం నా బీసీ, నా ఎస్సి, నా ఎస్టీ, నా మైనారిటీ లాంటి మోసపూరిత మాటలు తప్ప వారికీ చేసింది శూన్యం అన్నారు. గత తెలుగుదేశం హయం లో టీటీడీ చైర్మన్ లుగా బీసీ లు, ఇపుడు తన సామాజిక వర్గానికి చెందిన సుబ్బా రెడ్డి, కరుణాకర్ రెడ్డి నియమించారు. అన్ని యూనివర్సిటీ లలో వైస్ ఛాన్సలర్ లుగా బీసీ లు, నేడు తన సామాజిక వర్గంతో నింపేసాడు. బీసీ కార్పొరేషన్ చైర్మన్ లకు నిధులు లేవు, విధులు లేవు. సామాజిక శ్రేయస్సు పేరిట జగన్ రెడ్డి బీసీల భవిష్యత్తు, ఆత్మగౌరవం ఉనికే లేకుండా చేస్తున్నాడు. రాష్ట్రంలో జగన్ రెడ్డి పాలన మొదలు పెట్టినప్పటి నుంచి బీసీ సామాజిక వర్గానికి తీరని అన్యాయం జరుగుతోందన్నారు. పథకాలు ద్వారా డబ్బులు అందజేస్తామని జగన్



రెడ్డి చెబుతుండగా, సీఎం చెబుతున్న దానికి భిన్నంగా ప్రజల ఖాతాలు ఖాళీ అవుతున్నాయని, బీసీ యువతకు సరైన విద్యా ప్రోత్సాహకాలు అందడంలేదని రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థలన్నీ చిన్నాభిన్నం అయ్యాయని సరైన నాయకత్వం లేకపోవడంతో రాష్ట్రంలోని వ్యవస్థలన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయని వైసిపి ప్రభుత్వం పై సవితమ్మ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా ఉంటా : మంత్రి ఉషశ్రీ చరణ్



**రొద్దం, మేజర్ న్యూస్ :** ప్రజలకు, కార్యకర్తలకు అండగా ఉంటానని వైయస్సార్సీపి పెనుగొండ నియోజకవర్గం సమన్వయకర్త ఉషశ్రీ చరణ్ అన్నారు. గురువారం రొద్దం మండలంలోని శాపురం, కంబాలపల్లి, కంచి సముద్రం, తురకల పట్నం, బొక్షంపల్లి గ్రామాలలో మంత్రి పర్యటించారు. తొలుతగా శాపురం పోతులయ్య ఆలయంలో పూజలు నిర్వహించి ప్రారంభించారు. గ్రామాల్లో ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టారు. మంత్రి ఉషశ్రీ చరణ్ గ్రామాల్లో తిరుగుతూ ప్రజలతో మమేకమై అందర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ పెనుగొండ నియోజకవర్గానికి సమన్వయకర్తగా వచ్చానని తెలిపారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి మహిళలకు వివరించారు. జగనన్న మరోసారి ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా అహర్నిశలు కష్టపడి పని చేయాలని కార్యకర్తలకు నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పద్మ అక్కులప్ప, సి నారాయణ రెడ్డి, పొగాకు రామచంద్ర, ఎంపీపీ చంద్రశేఖర్, బి నారాయణ రెడ్డి, ఎన్ నారాయణరెడ్డి, తిమ్మయ్య, వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న చిత్రపటానికి నివాళులర్పించిన సవితమ్మ



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణ కేంద్రంలో కార్యాలయం నందు మరియు ఆర్‌డిఓ కార్యాలయం నందు బ్రిటీష్ వారి నిరంకుశత్వాన్ని ఎదిరించిన స్వాతంత్ర సమరయోధుడు, తెల్లదొరల అక్రమ పన్ను వసూళ్లపై తిరుగుబాటు చేసిన ధీశాలి శ్రీ వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వీట్ అందచేశారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు వడ్డెర కులస్తులు పాల్గోన్నారు.

# వడ్డే ఓబన్న చిత్రపటానికి బికె నివాళి



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తొలితరం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నియోజకవర్గం ఇంచార్జ్ బికె పార్థసారథి కేక్ కట్ ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# రథోత్సవ వేడుకలను విజయవంతం చేయండి

**- అర్చకులు విజయ్ కుమార్ శర్మ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎస్‌ఎల్వి మార్కెట్ వద్ద గల శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర నాగుల కట్ట ఆలయంలో ఈ నెల 16వ తేదీ మంగళవారం రెండవ షష్టి రోజున విశేష పూజలు, అదేవిధంగా నూతన రథమునందు శ్రీ వల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర నాగదేవతల రథోత్సవము కూడా నిర్వహిస్తున్నట్లు అర్చకులు వై. విజయకుమార్ శర్మ, సుబ్రహ్మణ్యేశ్వర నాగదేవత భక్తాదులు పేర్కొన్నారు. అనంతరం అర్చకులు మాట్లాడుతూ ఉదయం 7 గంటలకు పాలాభిషేకం, తదుపరి వెండి కవచ సమర్పణ, అనంతరం ఉత్సవ మూర్తులను నూతన నూతన రథమునందు వేంచేపు చేసి, పట్టణ పురవీధులలో ఊరేగించబడునని తెలిపారు. అదేవిధంగా దేవాలయ సన్నిధి ప్రవేశము, మహా నివేదన, అష్టావధాన సేవ, మహా మంగళహారతి, తీర్థ ప్రసాదాల కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని చెప్పారు. చివరిగా వందలాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. స్వామివారి రథము ఊరేగింపు ఆలయము నుండి జట్కా స్టాండ్, అంజుమాన్ సర్కిల్, తేరు బజారు వరకు నిర్వహిస్తామని తెలిపారు.

# సాగులో ఉన్న పేదలకు పట్టా పాస్ బుక్కులు ఇవ్వాలి

**-ఏపి వ్యవసాయ కార్మిక సంఘం**

**భూ సాధన కమిటీ ఆధ్వర్యంలో మంత్రికి వినతి**

**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండలం కోగిర రెవిన్యూ పొలం 669నందు సాగులో ఉన్న పేదలకు అసైన్మెంట్ కోసం చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం భూ సాధన కమిటీ ఆధ్వర్యంలో కమిటీ అధ్యక్షులు అనిత అధ్యక్షతన నియోజకవర్గ సమన్వయకర్త స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నారాయణ మాట్లాడుతూ కోకిల గ్రామ సభకు విచ్చేసిన మంత్రివర్యులు దృష్టికి పేదలు సాగులో ఉన్న భూముల సమస్యను తీసుకెళ్లడం జరిగిందని, ప్రభుత్వ భూమిని కోగిర, శ్యాపురం, కంబాలపల్లి, బొక్సం పల్లి, బీదాను పల్లి గ్రామాలకు చెందిన దళిత, గిరిజన, బలహీన వర్గాల భూమి లేని నిరుపేదలు (కందులు, జొన్నలు, కొర్రలు) పంట సాగు చేస్తున్నారు. వీటిని అసైన్మెంట్ చేసి పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వాలని సంబందించిన రెవిన్యూ అధికారులకు విజ్ఞప్తులు చేసిన అధికారులు మా పరిధి కాదు, సదరు భూమి అటవీ భూమి అని తెలుపుతున్నారని, అదేవిధంగా తమరి శాఖా పేరు చెప్పి టింబక్ట్ సంస్థ పేదలను భయభ్రాంతులకు గురి చేస్తూ పేదల వ్యవసాయ సాగు భూములకు అడ్డు పడుతున్నారు. కావున తమరు దయచేసి పేదలకు న్యాయం జరిగే విధంగా పై సర్వే నంబర్లలో పేదల సాగు భూమికి హక్కులు కల్పించి తగిన ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామ సర్పంచ్ కూడా మద్దతు తెలిపారు. స్పందించిన మంత్రి వర్యులు మాట్లాడుతూ తప్పకుండా అధికారులతో సమాచారం తీసుకొని న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామాంజినమ్మ, రమణమ్మ, చిన్న అంజినప్పా, లక్ష్మి, నాగమణి, అశోక్ లతో పాటు 50మంది పాల్గొన్నారు.

## వరుసగా వ్యవసాయ బోరు బావుల కేబుల్ వైర్ల చోరీలు

### – అన్నదాతలకు కంటి మీద కునుకు కరువవుతున్న వైనం



**మడకశిర మేజర్ న్యూస్:** వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం సాగిస్తు వస్తున్న అన్నదాతలకు చెందిన వ్యవసాయ బోరు బావుల కేబుల్ వైర్ల వరుస చోరీలతో రైతులకు కంటి మీద కునుకు కరువవుతోంది. రాత్రి అయితే చాలు అన్నదాతల మదిలో ఆందోళన మొదలు అవుతుంది. ప్రధానంగా గుర్తు తెలయని దుండగులు రాత్రుల్లో రైతుల పోలాల్లో వుంటున్న వ్యవసాయ బోరు బావుల కేబుళ్ళను టార్గెట్ చేసి మరి కత్తిరించుకొని వెళ్తున్నారు. బుధవారం రాత్రి మండల పరిధిలోని పిఎస్ తాండ, గుండుమల , సింగేపల్లి , సిద్దగిరి గ్రామాల పరిధిలోని 20 మంది రైతుల కు చెందిన వ్యవసాయ బోరు బావుల కేబుల్ వెర్లను తస్కరు లు తస్కరించుకొని వెళ్ళారు. దీనికి తోడు గత పక్షం రోజుల క్రితం గుర్రపుకొండ , కదిరేపల్లి గ్రామల్లో కూడా దొంగలు వ్యవసాయ , రక్షిత నీటి పథకాలకు సంబంధించిన కేబుళ్ళ ను కత్తించుకు పొయారు. కదిరేపల్లి గ్రామంలో రక్షిత నీటి పథకం కేబుల్ ను 15 రోజుల క్రితం దొంగలు దోచు గెళ్ళగా స్ధానిక సర్పంచు మరమ్మతు చేయించారు. కాగా బుదవారం అర్ధరాత్రి సమయంలో తదితర మరో మారు రక్షిత నీటి పథకం కు సంబంధించిన కెబుల్ ను దోచుకెళ్ళారు. రైతుల వ్యవసాయ బోరు బావుల కేబుళు చోరీ జరగడానికి పోలీసులు పల్లె బాట పట్టకపోవడంతో దొంగతనాలుకున్నాయన్న వాదనలు బలంగా వినబడుతు న్నాయి. నైట్ బీట్ పేరుతో పోలీసులు కేవలం మడకశిర పట్టణంకే పరిమితం కావడం గ్రామీణ బాట పట్టకపోవడంతో వరుసగా చోరీలు జరుగుతున్నాయన్న ఆరోపణలు పోలీసులు నెత్తినెసుకుంటున్నారు. ఇప్పటికైనా పోలీసులు గ్రామీణ ప్రాంతాల్లో గస్తీని ముమ్మరపు చేసి అన్నదాతల ఆక్రందనలను ఆపాల్సిన అవసరం పోలీస్ శాఖపై ఎంతైనా ఉంటుంది.

## కొత్తచెరువులో వద్దే ఓబన్న విగ్రహం ఆవిష్కరణ



కొత్తచెరువు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో వడ్డెర్ల ఆరాధ్య దైవమైనటువంటి వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించిన మాజీ మంత్రి పల్లె ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ. వడ్డే ఓపెన్ వడ్డెర్ల యొక్క ఆరాధ్య దైవం అని స్వతంత్ర సమరంలో తన వీరత్వం ప్రశంసనీయ మైనదని అంతేకాకుం డా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సంస్థానంలో సైనాధిపతిగా కూడా తన వీరత్వాన్ని చాటుకున్నాడని తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వద్దె ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు. ఆరోజు ప్రాణాలకు తెగించి దేశం కోసం ఓబన్న చేసిన పోరాటం స్ఫూర్తిగా ఈరోజు రాష్ట్రం కోసం, ప్రజాస్వామ్య పరిర క్షణ కోసం ప్రజలు కదలి రావాలి. ఓబన్న ఆశయాలను సాధించు కోవాలి అని. వడ్డే ఓబన్న చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని. రాష్ట్రంలో వడ్డెర్ల అభ్యున్నతి కోసం పాటుపడే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని వడ్డెర్లు సైతం తెలుగుదేశం పార్టీకి వీర అభిమానులు కరుడుగట్టిన సైనికులు అని రాజకీయంగా ఆర్థికంగా వడ్డెరలను ప్రోత్సహించిన పార్టీ తెలుగుదేశమేనని కనుక ప్రతి ఒక్క సోదరుడు ఈసారి ఎన్నికలలో వడ్డే ఓబన్న స్ఫూర్తితో ఒక సైనికుడిలా పనిచేసి తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించే వరకు ప్రతి ఒక్కరూ శ్రమించాలని. మాజీ మంత్రి పల్లె పేర్కొన్నారు. అనం తరం కొత్తచెరువు మండల కేంద్రంలో వడ్డే ఓబన్న విగ్రహం ఆవిష్కరించి జయంతి వేడుకల్లో పాల్గొని అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు మహిళా నాయకురాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 14న ముగ్గుల పోటీలు..

పుట్టపర్తి మేజర్ న్యూస్: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో "మన ఊరు–మన ఆట"కార్యక్రమం ద్వారా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్ పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తి లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ పుట్టపర్తి లోని దుర్గమ్మ గుడి వద్ద"మన ఊరు–మన ఆట"కార్యక్రమం పేరుతో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం మండలాలకు చెందిన వీర మహిళలు, తెలుగు మహిళలతో కలిసి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. 14వ తేదీ ఉదయం 10 గంటలకు ముగ్గుల పోటీలు ప్రారంభమవుతాయని,పోటీలలో మొదటి స్థానంలో నిలిచిన వారికి కుట్టు మిషన్, రెండవ స్ధానంలో నిలిచిన వారికి గ్యాస్ స్టవ్, మూడో స్థానంలో నిలిచిన వారికి మిక్సీ అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పోటీలలో పాల్గొన్న అందరికీ బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు.



# వడ్డెర్లకు టిడిపి అండగా నిలుస్తోంది

### – టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి



వడ్డెర్ల సామాజిక వర్గానికి టిడిపి నిరంతరం అండగా ఉంటూ వారి సంక్షేమానికి భవిష్యత్తులో మరింత ఉజ్వల భవిష్యత్తు అందిస్తుందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి అభిప్రాయం వ్యక్తం చేశారు .గురువారం పట్టణంలోని శ్రీ మెట్టబండి ఆంజనేయ స్వామి దేవాలయ అవరణంలో స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఆసామాజిక వర్గ శ్రేణులతో కూడి ఘనంగా జరుపు కున్నారు . తొలుత వడ్డే ఓబన్న చిత్రపటానికి గుండు మల పూలమాల వేసి ఘనంగా మహానేతకు నివాళులు అర్పించి ఆనంతరం కేక్ కట్ చేసి పంచి పెట్టారు. వడ్డే ఒబాన్న జయంతి వేడకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 జరుగ బోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అత్యధిఖ స్థానాల్లో గెలుపొంది అధికారం సైవసం చేసుకోవడం ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబు నాయుడు భాధ్యతలు చేపట్టడం ఖాయమని జోష్యం చెప్పారు. పార్టీ అధికారంలోకి రాగానే స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను ప్రభుత్వ లాంఛనాలతో జరపడానికి కృషి చేస్తానని ఆయన ఉద్ఘాటించారు. వైసీపీ ప్రభుత్వంలో వడ్డెర్ల పై అక్రమ కేసులు బనాయించారని అన్నారు. భవిషత్ లో జిల్లాలో ఎక్కడ వడ్డెర్ల కు ఎలాంటి ఆపద రాకుండా వారికి తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని చెప్పారు. జయంతి వేడుకల్లో రాష్ట్ర కార్యదర్శి డాక్టరు శ్రీనివాస మూర్తి , వడ్డెర సంఘం నాయకుడు అక్కంపల్లి బాబు, రఘురాం ,దేవరాజు, రామచంద్ర , మంజు , రమేష్ , గోవిందప్ప , డాక్టర్ సెల్ తాలుకా అధ్యక్షులు కృష్ణమూర్తి , పట్టణ అధ్యక్షుడు మనోహర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్, బీమరాజు ,మంజునాథ్ ,అంజక్క ,సోషల్ మీడియా కోఆర్డినేటర్ బేగార్లపల్లి రవి, రాజ్‌కుమార్ , వెంకటర మణప్ప ,గోవింద్ ,హరి , రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వద్దె ఓబన్న జయంతి వేడుకలు



నల్లమాడ, మేజర్ న్యూస్ :

నల్లమాడ మండల కేంద్రంలో వడ్డెర్ల ఆరాధ్య దైవమైన వడ్డే ఓబన్న జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహ ఆవి ష్కరణ నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. వడ్డే ఓబన్న వడ్డెర్ల ఆరాధ్య దైవం అని, స్వతంత్ర సమరంలో తన వీరత్వం ప్రశంస నీయమన్నారు.అంతే కాకుండా ఉయ్యా లవాడ నరసింహారెడ్డి సంస్థానంలో సైనాధి పతిగా కూడా తన వీరత్వాన్ని చాటుకున్నాడని తొలితరం స్వాతంత్ర్య సమర యోధుడు వద్దె ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయు నికి ఘన నివాళులు అర్పించడం జరిగిందని నాయకులు పేర్కొ న్నారు. ఆరోజు ప్రాణా లకు తెగించి దేశం కోసం ఓబన్న చేసిన పోరాటం స్ఫూర్తిగా నేడు రాష్ట్రం కోసం, ప్రజా స్వామ్య పరిరక్షణ కోసం ప్రజలు కదలి రావాలి. ఓబన్న ఆశ యాలను సాధించు కోవాలని, వడ్డే ఓబన్న చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడుచుకో వాలని, రాష్ట్రంలో వడ్డెర్ల అభ్యున్నతి కోసం పాటుపడే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని వడ్డెర్లు సైతం తెలుగుదేశం పార్టీకి వీర అభిమానులు కరుడుగట్టిన సైనికులు అని రాజకీయంగా ఆర్థికంగా వడ్డెరలను కనుక ప్రతి ఒక్క సోద రుడు ఈసారి ఎన్నిక లలో వడ్డే ఓబన్న స్ఫూర్తితో ఒక సైనికు డిలా పనిచేసి మెజా ర్టీతో గెలిపించే వరకు ప్రతి ఒక్కరూ శ్రమిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లెల జయరాం, పల్లపు జయచంద్ర మోహన్, అధ్యక్షుడు సుధాకర్, నాయకులు రవీంద్ర, పల్లపురామప్ప, సోమశేఖర్, జయప్ప, నారాయణస్వామి, చంద్ర, రమణ, పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన కందికుంట

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కే. పూలకుం టలో టిడిపి కార్యకర్త నిర్మలమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాన్ని గురు వారం కదిరి టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ పరామ ర్శించారు. అలాగే అక్బర్ కుటుంబ సభ్యులను కలిసి పరా మర్శించారు. ఓరువాయి గ్రామంలో ఇటీవల మృతి చెందిన టీడిపి కార్యకర్తలు గురు స్వామి, వినయ్ కుమార్ కుటుం బాలను పరామర్శించి వారిని అండగా ఉంటా మని టిడిపి ఇన్చార్జ్ కందికుంట భరోసా కల్పించారు. మండల కన్వీనర్ రాజశేఖర్, మాజీ ఎంపిపి మాబుసాబ్, సింగల్ విండో మాజీప్రెసిడెంట్ ఎద్దుల అంజినప్ప, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మ న్ అశ్వర్థ నాయుడు, కిరణ్, రమేష్, గుత్తా ప్రసాద్, నాగేంద్ర, సుబహాన్, మల్లి, శ్రీనివాసులు, కుమార్ పాల్గొన్నారు.



## గ్రామాలలో జూదం ఆడితే కఠిన చర్యలు : ఎస్సై



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగ దృష్ట్యా గ్రామాల్లో కోడి పందాలు, పేకాట వంటి జూదం ఆడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామ ని ఎస్సై మల్లికా ర్జున రెడ్డి హెచ్చరిం చారు. మండలంలోని, వీర ఓబునపల్లి ,వెంక టాపురం లలో ఎస్సై మల్లికార్జున్ రెడ్డి సిబ్బందితో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా ఆయా గ్రామ ప్రజల తో ఎస్ ఐ మాట్లా డుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా అందరూ సంతోషంగా, ఐకమత్యంగా పండుగ చేసుకోవాలన్నారు. చిన్నచిన్న విషయా లకు, గ్రామాల్లో గొడవలకు వెళ్లకుండా సర్దుకుపోవాలన్నారు. ప్రధానంగా సంక్రాంతి పండుగ దృష్ట్యా, కోళ్ల పందాలు, పేకాట వంటివి ఆడితే అలాం టి వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఏఎస్ఐ కిషోర్ రెడ్డి, పోలీసులు, గ్రామస్తులు ఉన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి..



హిందూపురం మేజర్ న్యూస్: హిందూపురం టౌన్ శ్రీకంఠ పురంలో గురువారం నాడు వడ్డే ఓబన్న 217 వ వర్తంతి వేడుకలు వడ్డెర సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడతూ వడ్డెర అరధ్య దైవం ఓబన్న పేద ప్రజల ఆశ జ్యోతి అమర వీరుడు ఓబన్న బ్రిటిష్ వారిని సైతం లెక్క చేయకుండా పోరాడి పెదలకి ఆకలి తీర్చి డబ్బు ఇప్పించి ప్రతి ఒక్క సామాజిక వర్గానికి న్యాయం చేసే విదంగా పోరాటాము చేసిన మహా వ్యక్తి అలాంటి వారి ఆశయలను మరవకుండా ప్రతి ఒక్కరూ ఆయన్ని స్మరించుకోవాలి.రాబోవు తరాలకు తెలిసే విధంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు జరుపుకుందాం అన్నారు.ఈ కార్యక్రమంలో వడ్డెర సంగం నాయకులు రంగప్ప, ప్రసాద్, కొల్లకుంట ఆంజనప్ప, నాగరాజు, దుర్గ నవీన్, అశ్వతప్ప, అక్కులప్ప వెంకటేషులు, వెంకటరమణప్ప, టీచర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ దుర్గ మం జుల, నాగరాజు, పరిగి హనుమప్ప,శివ గోవిందు, గంగాధర్ దుర్గ, గురు, జ్యోతి, మూర్తి,రవి,దుర్గ నాని, చంద్రయడు,మహారాజ్ పాల్గొన్నారు.

## కుష్టువ్యాధి గుర్తింపు సర్వేను పక్కాగా నిర్వహించండి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లాలో జరుగుతు న్నా కుష్ఠ వ్యాధి గుర్తింపు కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని. ప్రతి అను మానిత కుష్ఠ సోకినా వ్యక్తిని గుర్తించి డాక్టర్స్ చేత వ్యాధిని నిర్ధారిం చి. ఉచితంగా యం డి టి మందులను అందించాలని ఆదేశించారు అలాగే జిల్లా స్థాయిలో డి యం హెచ్ ఓ , జిల్లా కుష్ఠ వ్యాధి అధికారి కార్యక్రమానికి సంబంధించి సమీక్షా చేయాలనీ స్టేట్ లెప్రసి జాయింట్ డైరెక్టర్ డా దేవసాగర్ కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుష్ఠ వ్యాధిని సమాజం నుండి సమూలంగా నిర్మూలించాలని అందుకు ప్రతి వైద్య సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డా ఈబి దేవి ,జిల్లా కుష్టువ్యాధి నిర్మూలన అధికారి డా అనుపమ జేమ్స్ , డా గంగాధర్ రెడ్డి , పీఎంఓ నాగన్న , హెచ్ ఈ ఓ సత్యనారాయణ. డి పి యం ఓ సూర్యప్రకాష్ రెడ్డి ,రాముడు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికల్లో సమర్థవంతంగా పనిచేద్దాం

**– జిల్లాలోని పోలీసు, సెబ్, ఎక్సైజ్, ఆర్టీఏ, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్, అటవీశాఖ అధికారులతో సమన్వయ సమావేశం – ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్**






**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికలలో అన్ని విభాగాలు కలిసి సమర్థవంతంగా పని చేద్దామని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని పోలీసు, సెబ్, ఎక్సైజ్, ఆర్టీఏ, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్, అటవీశాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. రాబోవు ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా ప్రణాళికా బద్ధంగా అన్నిరకాల ముందస్తు చర్యలు చేపడదామన్నారు. స్టాటిక్ చెక్ పోస్టులు, డైనమిక్ చెక్ పోస్టులలో సమన్వయంతో పని చేద్దామన్నారు. బెల్టు దుకాణాలు జిల్లాలో ఉండకూడదు. అక్రమంగా నగదు, బంగారు ఆభరణాల తరలింపు జరుగకూడదన్నారు. ఎన్డిపిఎల్, డిపిఎల్, నిబంధనల ప్రకారం సీజ్ చేయాలి. ఉన్నది ఉన్నట్లు సీజ్ చేసి వేగవంతంగా డిస్పోజల్ చేయాలి. కేసు నమోదు, నిందితుల అరెస్టు అంతా చట్టపరంగా జరగాలి. తరలింపుదారులతో పాటు మూలమైన కింగ్ పిన్ లను కూడా వదలొద్దన్నారు. ఎఫ్ జె వాష్, ఐ.డి లిక్కర్, గంజాయి సీజ్ చేయండి. పి.డి యాక్టుకు అర్హులైన వారిని ఐడెంటిఫై చేయాలన్నారు.

నగదు సీజ్, ఆ తర్వాత ప్రక్రియ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. అక్రమంగా ఇసుక, మట్టి ఏవి అనుమతించొద్దు. అటవీశాఖ పరిధిలోని మెటీరియల్ కూడా అక్రమంగా రవాణా జరుగరాదన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణ, హనుమంతు ( ఏ.ఆర్ ), డిటిసి, ఎక్సైజ్ సూపరింటెండెంట్, రీజినల్ విజిలెన్స్ ఆఫీసర్ మునిరామయ్య, కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్, అటవీశాఖ అధికారి , డీఎస్పీలు ఆంథోనప్ప, బి.శ్రీనివాసులు, సి.ఎం గంగయ్య, యు.నరసింగప్ప, జి.ప్రసాదరెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజా, ట్రైనీ డీఎస్పీ హేమంత్ కుమార్, జిల్లా పోలీసు కార్యాలయ పరిపాలన అధికారి శంకర్, లీగల్ అడ్వైజర్ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లాలోని సి.ఐ లు, ఎస్సైలు, మహిళా పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు, విడపనకల్లు, పుట్లూరు

# జగన్ పాలనతో రాష్ట్రం అధోగతి..

- రాష్ట్రాన్ని చంద్రబాబు తప్ప ఎవరూ కాపాడలేరు
- ఉమ్మడి అనంతపురం జిల్లాలో అన్ని సీట్లు గెలవబో తున్నాం
- ఇప్పటికే తాడేపల్లిలో వణుకు మొదలైంది
- టిడిపి ఇంచార్జ్ కందికుంట వెంకటప్రసాద్



**కదిరి, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి జగన్ పాలనతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధోగతి పాలైందని, రాష్ట్రానికి భస్మా సురుడిలా మారారని కదిరి టీడీపీ ఇంచార్జ్ కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక విధ్వంసకర పాలన సాగుతోందని, అన్ని వ్యవస్థలు దెబ్బ తిన్నాయని ఆరోపిం చారు. రాష్ట్రంలో అవినీతి, దౌర్జన్యాలు, అక్రమ సంపాదనలే కనిపిస్తున్నాయన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఈ సైకో సీఎం పాలన తో విసిగిపోయార న్నారు. ఈ ఐదేళ్ల వైసీపీ పాలనలో యువత నిరుద్యో గులుగా మారారని, రాష్ట్రంలో పరిశ్రమలు ఒక్కటి కూడా రాలే దన్నారు. ఇసుక, గ్రానైట్, మట్టి, రియల్ ఎస్టేట్ మాఫియాలతో కోట్ల రూపాయలు దోపి డీ చేస్తున్నారని ఆగ్ర హం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఉన్న వనరులను వినియో గించుకుంటూ సంపద సృష్టి, పరిశ్రమల స్థాప న దిశగా అడుగులు వేస్తే, వైసీపీ హయాం లో ఉన్న వనరులు దోపిడీ చేస్తూ ముం దుకు సాగారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో భూముల రికార్డులు తారుమారు చేసి వాటిని అమ్ముకు నేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరో పించారు. భూహక్కు చట్టం అమలైతే అనేక ఇబ్బందులు వస్తా యని, వాటిని కూడా ముఖ్య మంత్రి తాకట్టు పెట్టి రుణాలు తీసుకో స్తున్నట్లు ఆరోపిం చారు. ఇలాంటి అరాచకాలను చూసి ప్రజలు విసిగిపో యారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చంద్రబాబు తప్ప ఈ రాష్ట్రాన్ని ఎవరూ కాపాడలేరని, చంద్రబాబు నిర్వహి స్తున్న రా కదలిరా బహిరంగ సభలకు తరలి వస్తున్నార న్నారు. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని ఎమ్మె ల్యే సీట్లు తెలుగు దేశం పార్టీ అభ్యర్థులు గెలుపొందడం ఖాయ మన్నారు. రాష్ట్రంలో ప్రజలకు వైఎస్సార్సీపీ చేస్తున్న అన్యాయాలను, అక్రమాలను ఎత్తిచూపేందుకు చంద్ర బాబు రా...కదలిరా ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వ అవినీతి, అన్యాయాలపై ప్రశ్నల వర్షం కురిపిస్తుంటే.. తాడేప ల్లి ప్యాలెస్ లో వణుకు మొదలైందన్నారు. ఇటు జనం కూడా భారీగా తరలిరావడం వలన తెలుగుదేశం పార్టీలో రెట్టింపు ఉత్సా హం కనిపిస్తోం దన్నారు.

## వైసిపి సమన్వయకర్త పర్యటన



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్:** కదిరి వైసిపి సమన్వయకర్త మక్బూల్ హమ్మద్ గురువారం మండల కేంద్రంలో పర్యటించారు. ఎన్ పీ కుంట వైయస్సార్ పార్టీ నాయకులు, మం డల ప్రజలు, కార్య కర్తలు ప్రతి ఒక్కరికి అభివాదం తెలిపారు. వారివెంట పూలశ్రీనివాసరెడ్డి, ఆవుల బాల కృష్ణ నాయుడు, జగదీశ్వర్, రెడ్డి, రంగా రెడ్డి, నాయకులు ఉన్నారు.

## మాజీ మంత్రి పల్లె పరామర్శ

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి గురువారం మండలంలో పలువురి టిడిపి నాయకులను పరామర్శించారు. అందులో భాగంగా తెదేపా,ఐ ఎన్టియుసి నాయకులు నిజవలి ఇటీవల గుండెకు సంబం ధించిన చికిత్స లు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను మంత్రి పరామర్శించి ఆరోగ్య విషయాలు తెలుసు కొన్నారు. అలాగే దిగువపల్లి గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం మృతి చెందిన ఆంజనేయులు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట నాయకుల ఆర్ఎంపి జాకీర్, శంకరప్ప ప్రసాద్, అంజనప్ప తో పాటు పలువురు పాల్గొన్నారు.



# ప్రాథమిక కేంద్రాలలో ప్రసవాలు చేయాలి

**– డీఎంహెచ్ఓ డాక్టర్ ఈబీ దేవి**




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి. డా ఈ బి దేవి గారి అధ్యక్షతన జిల్లా నందు వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల యందు వుందు హెల్త్ మానేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ నోడల్ అధికారుల సమీక్షా సమావేశం నిర్వహిం చడం జరిగింది . ఈ సందర్భంగా డి యం హెచ్ ఓ మాట్లాడుతూ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నందు ప్రతి నెల కనీసం పది కాన్పులు చేయాలనీ. ప్రతి గర్భిణీ ని కాన్పుకోసం పై ఆసుపత్రులకు పంపడం వల్ల ఆసుపత్రులలో వసతుల తో పాటు మరిన్ని ఇబ్బందులు వస్తావని కావున కేవలం హై రిస్క్ గర్భిణీ స్త్రీ లను మాత్రం పై ఆసుపత్రులకు పం పాలని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష 2 కాంపులకు వైద్య సేవలు అవసర మైన ప్రజలను పంపాలని కోరారు. అలాగే రెఫరల్ కేసు లకు మెరుగయినా చికిత్సలు పొందేలా చూడాలని, కంటి వైద్యానికి సంబంధించి అవసరమైన వారికి కాటరాక్ట్ చికిత్సలు అందించాలని కోరారు. రీప్రోడక్టివ్ చైల్డ్ హెల్త్ పోర్టల్ నందు గర్భవతుల మరియు పిల్లల యొక్క వైద్య సేవ వివరాలను ఎప్పటి కప్పుడు పొందుపరచాలని , మదర్ అండ్ చైల్డ్ కు సంబంధించిన వైద్య సేవల వివరాలు కూడా యం సి పి కార్డు నందు పొందుపరచాలని ఆదేశించారు. .జనన మరణ నమోదు గురించి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీపీఎంఓ డా రవిశంకర్ ,గణాంక అధికారి మారుతీ ప్రసాద్ ,ఉప గణాంక అధికారి గోవింద గౌడ్ ,అసిస్టెంట్ గణాంక అధికారి లక్ష్మినరసమ్మ. మొదలగు వారు పాల్గొన్నారు.

### సరిహద్దు కర్నాటక ప్రాంతంలో

# రోడ్డు ప్రమాదంలో ఆంధ్ర వాసికి తీవ్రగాయాలు

**మడకశిర మేజర్ న్యూస్ :** సరిహద్దు కర్నాటక ప్రాంతం లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఓ యువకుడు తీవ్ర రక్త స్రావ గాయాలతో స్పృహ తప్పి పడిపోయిన సంఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది . ఇందుకు సంబంధించి వివరాలు ... మండల పరిధిలోని సరిహద్దు న వుంటున్న కర్నాటక ప్రాంతంకు చెందిన దొమ్మ తమరి గ్రామం మీదుగా మడకశిర పట్టణం వైపు ద్విచక్ర వాహనంలో వస్తుండగా వద్ద మార్గ మధ్యలో రోడ్డు ప్రమాదానికి గురియ్యి తీవ్ర రక్తస్రావంతో స్పృహ తప్పిపడిపోయాడు.



రోడ్డు ప్రమాదానికి సంబంధించి యాదృచ్ఛికంగా జరిగిందా , గుర్తు తెలియని వాహనం గుద్దుకు పోయిందా అన్నది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి వుంది. కాగా క్షతగాత్రుడు ఆంధ్ర , కర్నాటక ప్రాంతానికి చెందిన వాడా ? ఎక్కడి నుండి వస్తున్నాడు ఎక్కడికి వెళ్త తున్నాడు అన్న వివరాలు కూడా పోలీసుల దర్యాప్తులో తేలాల్సి వుంది.

# ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండలంలోని వడ్డెర కులస్తులందరూ కలిసి గురువారం పెద్దమ్మ గుడి నుండి వెళ్లి ఎన్టీఆర్ సర్కిల్లో వడ్డే ఓబన్న చిత్రపటానికి కు పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి, ఘనంగా వడ్డే ఓబన్న 217వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన సోమందేపల్లి వడ్డెర కులస్తులు, అలాగే ఆయన దేశానికి చేసిన సేవలు గుర్తు చేశారు. తొలితరం స్వతంత్ర సమరయోధుడు వడ్డీ ఓబన్న ఆరోజు ప్రాణాలు తెగించి దేశం కోసం ఓబన్న చేసిన పోరాటం స్ఫూర్తిగా మనం తీసుకోవాలని, ఈరోజుకి గుర్తుండి పోయాలా పోరాటం చేశారన్నారు. బ్రిటిష్ నిరంకుశత్వాన్ని ఎదిరించిన మొదటి స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న. ఆయన జయంతి జరుపుకోవడం మనకందరికీ చాలా సంతోషంగా ఉంది. తెల్ల దొరల అక్రమ పన్ను వసూళ్లపై తిరుగుబాటు చేసిన మన వడ్డెర ఓబన్న. ఓబన్న ని దిశాలి అని కూడా అంటారు. బ్రిటిష్ ప్రభుత్వం పై నిరంకుశ పాలన వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన వీరోచిత పోరాట యోధుడు వడ్డే ఓబన్న. పన్ను కట్టకూడదని తిరుగుబాటు చేసి తెల్ల దొరల గుండెల్లో దడ పుట్టించిన వీరుడు మన రేనాటి ముద్దుబిడ్డ ఓబన్న. ఉయ్యాలవాడ సైరా నరసింహారెడ్డి కుడి భుజం అంగరక్షకుడు, చిన్ననాటి, బాల్యమిత్రుడు, నమ్మిన ప్రాణ స్నేహితుడు, మాట ఇచ్చి మరణం పొందే వరకు వెంట ఉండిన మన వడ్డెర ఓబన్న. బ్రిటిష్ మిలిటరీని ముప్పు తిప్పులు పెట్టి, వీర మరణం పొందిన బహుశాలి పరక్రమంతుడు అని చరిత్ర చెబుతుందన్నారు. భూమి మీద సూర్యచంద్రులు ఉన్నంతవరకు వడ్డెర ఓబన్న చరిత్ర ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సూరి, శివప్ప వెంకటేష్, శ్రీనివాసులు, బాలు, వడ్డెర కులస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం బెదిరింపులకు బెదిరేది లేదు..

# ఎస్మాకు తగ్గేదేలే!!

-31వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం పలు విధాలుగా బెదిరింపులకు దిగినా, తాకీదులు జారీ చేసినా, చివరికి ఎస్మా చట్టాన్ని ప్రయోగించినా అలాంటి బెదిరింపులకు బెదిరేది లేదని, ఎస్మా కు తగ్గేదేలే అని అంగన్వాడీలు భీష్మించారు. తమ వేతనం పెంచాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 31 వ రోజుకు చేరింది. గత డిసెంబర్ 12 నుంచి చేపట్టిన సమ్మెబాట నిర్విరామంగా కొనసాగుతోంది. ఉరవకొండ సెక్టార్ కు సంబంధించి అంగన్వాడీలు స్థానిక రిజిస్టర్ కార్యాలయం వద్ద సమ్మె పోరును సమిష్టిగా సాగిస్తున్నారు. అనేక రూపాల్లో తమ నిరసనలు వ్యక్తపరిచారు. అంగన్వాడీలు సమ్మెకు దిగి 31 రోజులు కావడంతో మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో గాంధీ విగ్రహం వద్ద 31 సంఖ్య ఆకారంలో కూర్చుని నిరసన తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ డౌన్ డౌన్ అంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. తమ డిమాండ్లు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మెను విరమించే ప్రసక్తే లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మధుసూదన్, సిఐటియు ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు కె. ధనలక్ష్మి, శ్వేత నాగు, జ్యోతి, నాగమణి, వరలక్ష్మి, ఝాన్సీ, రంగమ్మ, తులసి బాయ్, సరస్వతి, దేవి, నాగవేణి, చాముండేశ్వరి, సల్మా తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



**లేపాక్షి మేజర్ న్యూస్:**-మండలంలోని సిరివరం,మానేపల్లి గ్రామపంచాయతీలలో గురువారం నాడు వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఈఓఆర్డి శివన్న,డి.అర్.సుబ్రమణ్యం,బిజెపి మండల అధ్యక్షుడు ఎం.నరసింహా మూర్తి పాల్గొన్నారు. కేంద్ర పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని తెలుసుకోవడం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి కార్యక్రమం వికసిత్ భారత్ సంకల్పయాత్ర అదేవిధంగా నరసింహమూర్తి మాట్లాడుతూ కేంద్రం నుంచి వస్తున్నటువంటి పథకాల గురించి ప్రజలలో కొంతమందికి అవగాహన లేకపోవడంతో అభివృద్ధి నోచుకోలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కాబట్టి ఏ ఏ పథకానికి సంబంధిన్చిన అధికారులు ఉన్నారో వారు ప్రజలకు అవగాహన కల్పించి పూర్తిగా సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు ముందుకెళ్లాలని ప్రజల అభివృద్ధికి అధికారులు ముందడుగు వేయాలని తెలియజేస్తూ కొన్ని శాఖలకు సంబంధించిన అధికారులు ఈ కార్యక్రమానికి రాకపోవడంతో ఆయన ఆవేదనం వ్యక్తం చేశారు ప్రజల కోసమే అధికారులు పనిచేయలి తప్ప అధికార దుర్వినియోగం చేస్తూ ప్రజలకు అందుబాటులో లేకుండా అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. 2047 నాటికి భారతదేశంలో అన్ని రకాలుగా అభివృద్ధి చెంది ప్రజలు చైతన్యవంతులుగా కావాలనే ఉద్దేశంతో మన భారత ప్రధాని నరేంద్ర మోడీ ఎంతో కృషి చేస్తున్నారు. కాబట్టి మన భారత ప్రధానికి అండగా నిలబడాలని ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా ఎదుగుతున్న మన దేశాన్ని చూసి మనం తప్పకుండా గర్వపడాలి దీనికి అధికారులు కూడా ప్రజల వైపున నిలబడి ఎవరైతే అర్హులు ఉన్నారో వారికి తప్పకుండా న్యాయం చేసే దిశగా ముందుకు వెళ్లాలని,కేంద్రం నుంచి వస్తున్న పథకాలు గురించి ప్రజలకు వివరించి ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా

# తాటిచెర్ల సుధాకర్ నియామకం




**ఉరవకొండ, మేజర్ న్యూస్** : నియోజకవర్గ మండల కేంద్రం ఉరవకొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తాటిచెర్ల సుధాకర్ ను జిల్లా కాంగ్రెస్ పార్టీ నియమించింది. గురువారం అనంతపురం లోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాపరెడ్డి, ఉరవకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ పొడపాటి రామానాయుడు చేతుల మీదుగా తాటిచెర్ల సుధాకర్ నియామక పత్రాలు అందుకున్నారు. పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తానని ఆయన తెలిపారు. పట్టణం కేంద్రంగా ప్రతీ కార్యకర్తను సమన్వయం చేసుకొని త్వరలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామన్నారు. వైయస్ షర్మిల రాకతో కాంగ్రెస్ పార్టీ కి మరింత బలం చేకూరిందని, గతంలో పార్టీ నుంచి బయటికి వెళ్లిన రాష్ట్ర స్థాయి నాయకులు సైతం కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సన్నాహాలు చేసుకుంటున్నట్లు గుర్తు చేశారు. తన పట్ల నమ్మకం ఉంచి పార్టీ పట్టణ అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు అఖిలభారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ, ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, డిసిసి అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాపరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ఇంద్రావతి ఓబులేసు, వజ్రకరూర్ పార్టీ మండల కన్వీనర్ శ్రీకాంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలి

**-జిల్లా కలెక్టర్ అరుణ బాబు**



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ఓటర్ల జాబితాలో పేరున్న ప్రతి ఒక్కరికి తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడడం ఎన్నికల అధికారుల బాధ్యత అని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ అరుణ బాబు పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి మరియు అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్,డిఆర్ఓ కొండయ్య, పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, కదిరి ఆర్డీవో వంశీ, ధర్మవరం ఆర్టీవో రమేష్ రెడ్డి, పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ, జిల్లా మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిజిటల్ రంగంలో వస్తున్న మార్పులను స్వీకరించి, తదనుగుణంగా ఎన్నికల ప్రక్రియలో మార్పులు తీసుకురావడం జరిగిందని, ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని అందుకు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు అవసరమని పేర్కొన్నారు. ఈవీఎంలు, వివిప్యాట్ మెషిన్లు పై ఓటర్లకు విశ్వాసం కలిగించేందుకు వాటిని గురించి ప్రజలకు వివరించేందుకు స్వీప్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.జిల్లాలో రాబోయే ఎన్నికల నిర్వహణకు సుమారు 12,000 మంది సిబ్బంది నియమించడానికి చర్యలు చేపట్టుతున్నామని తెలిపారు. ఈరోజు శిక్షను పొందిన మాస్టర్ ట్రైనర్లు నియోజకవర్గంలో కూడా పిఓలకు, ఏపీఓలకు శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఎప్పుడు కూడా క్లోజ్ రూములోనే మాత్రమే డెమోస్ట్రా చేయాలని తెలిపారు, ఫస్ట్ రాండమైజేషన్, సెకండ్ హ్యాండ్ మైజేషన్, పోలింగ్ స్టేషన్ లు, మౌలిక వసతులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు, బ్యాలెట్ యూనిట్స్ 180 సెక్టార్లుగా విభజించడం జరిగిందని, 16 మంది జిల్లా అధికారులను పోలింగ్ నిర్వహణపై వివిధ విధులు నిర్వహించే విధంగా ప్రత్యేక విధులు కేటాయించడం జరిగిందని, ఈ జిల్లాలో పనిచేసే తాసిల్దార్లు రాబోయే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా వేరొక జిల్లాకు బదిలీ అవుతారని తెలిపారు. ఏ జిల్లాలో పనిచేసిన ఎన్నికల సమయంలో జాగ్రత్తగా మీ విధులు నిర్వహించాలని తెలిపారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు అందరూ సంసిద్ధంగా ఉండాలని తెలిపారు. క్లెయిమ్ల పరిష్కారంలో మన జిల్లా అధికారులు సమిష్టి కృషితో మంచి ఫలితాలు రావడం జరిగిందని తెలిపారు. అన్ని పోలింగ్ స్టేషన్ ప్రాంగణంలో తగిన ర్యాంపు సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో 1561 పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని తెలిపారు,ఇప్పటికే సెక్టర్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. దివ్యాంగుల ఓటు వేసేందుకు అవసరమైన రవాణా, పోలింగ్ కేంద్రాలలో సులభంగా ప్రవేశించేందుకు ప్రత్యేక చర్యలు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. నియోజకవర్గానికి సుమారు పది మంది మాస్టర్ ట్రైనర్లు నియమించడం జరిగిందని వారి ద్వారా నియోజకవర్గాలలో విస్తృతంగా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఎలాంటి సందేహాలు ఉన్న ఈ శిక్షణ కార్యక్రమంలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దారులు, కమిషనర్లు, ఎంపీడీవోలు, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

# జగన్ బీసీలను అణగదొక్కుతున్నారు

**– రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి**



మడకశిర మేజర్ న్యూస్ : వైసీపీ పాలనలో బీసీ నేతలకు , ప్రజలకు గౌరవం లేదని కేవలం విజయ సాయిరెడ్డి, సుబ్బారెడ్డి ,సజ్జల, తదితర నేతలకు ప్రాధాన్యత ఉంది తప్ప ఇతరులకు లేదని బీసీలను అగౌరపరుస్తున్నారని రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస మూర్తి లు ఆరోపించారు. పట్టణంలోని బాలాజీ నగర్‌లో పార్టీ కార్యాలయం లో ఆయన పాత్రికేయలతో మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఎంపీగా పనిచేసిన డాక్టర్ సంజీవ్ నాలుగున్నర సంవత్సరా ల కాలంలో ముఖ్యమంత్రి అపాయి ట్మెంట్ కోసం కేవలం రెండు సార్లు మాత్రమే కలిశారని ఈ విధంగా బీసీలకు అపాయిం ట్మెంట్లు ఇవ్వకుండా అగ్రకుల నాయకుల కు మాత్రం నిత్యముఅనుమతిస్తుంటారని ఆయన పేర్కొన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ సామాజిక వర్గానికి తీరని అన్యాయం చేసిందని ఆయన పేర్కొన్నారు . బీసీ విద్యార్థులకు విదేశీ విద్యను దూరం చేశారని కూడా ఆయన ఆరోపణలు గుప్పించారు. ఇప్పటికే రాష్ట్రంలో బీసీలపై 25 వేల ఎస్సి అట్రాసిటీ కేసులను నమోదు చేశారని ఆయన విమర్శించారు. బీసీలకు టిడిపిలోనే సముచిత స్థానం ఉంటుందని కావున రాబోయే ఎన్నికల్లో బీసీ ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం కోసం టిడిపిని గెలిపించాలని కూడా ఆయన పిలుపునిచ్చారు . కార్యక్రమంలో ఎస్సీ సెల్అధ్యక్షుడుమంజునాథ్,కన్వీనర్ మనోహర్ లక్ష్మీనారాయణ , మైనార్టీ సెల్ అధ్యక్షుడు భక్త ర్, బెగార్లపల్లి రవీంద్ర పాల్గొన్నారు .

# వైసీపీ ప్రభుత్వం బీసీలపై కక్ష సాధిస్తుంది..



రొళ్ల, మేజర్ న్యూస్ : రాష్ట్రములో వైసీపీ ప్రభుత్వం బీ సీ లపై కక్ష సాధింపు చర్యలతో ఇబ్బందులకు గురి చేస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కుంచిటిగా ఒక్కలిగా సాధికార సమితి అధ్యక్షులు వి ఎం పాండురంగప్ప పేర్కొన్నారు. గురువారం సత్య సాయి జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని బ్రహ్మసముద్రం మండల కేంద్రంలోని కళ్యాణదుర్గం ఇంచార్జ్ ఉమామహేశ్వర్ నాయుడు అధ్యక్షతన జరిగిన బీసీ సదస్సు కార్యక్రమం లో పాల్గొని ఆయన మాట్లాడారు. వీరితో పాటు ముఖ్య అతిథులుగా పార్లమెంట్ అధ్యక్షులు కృష్ణయ్య పార్టీ పరీక్షలకు నాగేశ్వర్ యాదవ కురుబ సంఘం అధ్యక్షులు రమణ కురుబ సాధికార సమితి అధ్యక్షులు పోతులయ్య వీరి సమక్షంలో బ్రహ్మసముద్రం మండల కేంద్రం నందు జయహో బీసీ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సైకో ప్రభుత్వానికి ఇంటికి సాగనంపే కార్యక్రమం భాగంగా ప్రతి ఒక్క బీసీ కులస్తులు బీసీ నాయకులు, బీసీ ప్రజలందరూ కలిసి ఏకతాటిపై వచ్చి ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ప్రతి ఒక్క నియోజకవర్గంలోని అత్యధిక స్థానాల్లో తెలుగుదేశం అభ్యర్థులను అత్యధిక మెజార్టీ లో గెలిపించుకోవాల్సిన బాధ్యత మన బీసీ కులాల పై ఉందని బీసీలు అంటే తెలుగుదేశం తెలుగుదేశం అంటే బీసీలను నిరూపించే సమయం ఆసన్నమైందని రాబోయే మూడు నెలల పాటు ప్రతి ఒక్క బీసీ నాయకుడు కార్యకర్తలు బీసీ కులస్తులందరూ ప్రతి గ్రామ గ్రామానికి వాడ వాడకు ప్రతి గడపగడపకు ప్రతి ఒక్క ఓటర్లను కలిసి ఈ సైకో ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలకు బీసీలకు ఎలా అన్యాయం చేసిందో వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క బీసీ నాయకులు కులస్తులపై ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# కొనసాగుతున్న అంగన్వాడీ కార్యకర్తల సమ్మె



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మహమ్మదాబాద్ క్రాస్ లో అంగన్వాడి వర్కర్స్, సిఐటియు నాయకులు అంగ న్వాడి కార్యకర్తల సమ స్యలు, పరిష్కారం చేయాలని చేపట్టిన సమ్మె గురువారం సైతం కొనసాగింది. సిఐటియు నాయకులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గత 31వ రోజులుగా వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ఐ సిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసు వద్ద నిరసనలు తెలిపి నట్లు పేర్కొన్నారు. 2 జీవో తీసుకొచ్చి అంగన్వాడి కార్యకర్తలను బెదిరింపులకు గురి చేస్తోందని వాపో యారు. కార్యకర్తల పరిష్కారం చేసేంతవ రకు మా పోరాటం ఆగదని తెలియజే శారు. ఇప్పటికైనా అంగన్వాడి కోర్కెలను డిమాండ్లను తీర్చాలని సమస్యలను పరిష్కా రం చేయకపోతే పోరా టం ఉద్రిక్తం చేస్తామని సిఐటియు నాయకులు తెలిపారు. ఈ కార్య క్రమంలో మండల కార్యదర్శి శ్రీరాములు, అంగన్వాడి కార్మికుల రంగమ్మ, మణిమాల, ఆదిలక్ష్మి, ఆశీర్వా దమ్మ, కిష్టమ్మ, కమలమ్మ, వరలక్ష్మి, అరుణమ్మ, అనసూ య, సుకన్య, అంగన్వాడి కార్య కర్తలు సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

# మృతిచెందిన వృద్ధుడిని గుర్తించండి..

రొళ్ల, మేజర్ న్యూస్ : మండలానికి సమీపంలో కర్ణాటక రాష్ట్రము తుమకూరు సిద్ధగంగా మఠంలో మృతి చెంది పోస్టు మార్టం నిమిత్తం ఆసుపత్రి లో ఉన్న 70 ఏళ్ల వృద్ధుడిని రొళ్ల మండలం సమీప గ్రామస్తులు గుర్తించి స్థానిక స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని హెూట్టేబెట్ట సర్పంచ్ ప్రకాష్ శుక్రవారం ప్రకటన విడుదల చేశారు.మృతుడి షర్ట్ కాలర్ పై సిందూ టైలర్ రొళ్ల అని ఉందని దింతో రొళ్ల పరిసర ప్రాంతం వృద్ధుడే ఉంటారని ఆయన తెలిపారు.మృతుడు కొన్నేళ్ల నుండి తన జీవనోపాధికి సిద్ధగంగా మఠం లో ఉంటున్నట్లు మఠం వారు సర్పంచ్ కు తెలియజేసారు.మృతుని మృతదేహం గుర్తు పట్టడానికి తుమకూరు ప్రభుత్వ ఆసుపత్రి లో ఉందని సంబంధికులు ఉంటే ఆసుపత్రి లేదా సిద్ధగంగా మఠం వారిని సంప్రదించలన్నారు.స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.



# ఆటో డ్రైవర్‌పై కత్తితో దాడి..

**– తీవ్ర గాయాలతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చేరిక**

**– డబ్బు వ్యవహారమే కారణం..**

**– విచారిస్తున్నామని వన్టౌన్ సిఐ రెడ్డప్ప వెల్లడి**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని బుడ్డప్ప నగర్ సచివాలయం సమీపంలో గురువారం తెల్లవారుజామున రెండు గంటల సమయంలో ఆటో డ్రైవర్ పై గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో దాడి చేసి గాయపరిచిన సంఘటన చోటుచేసుకుంది. దీంతో అతనిని హుటాహుటిన గమనించిన స్థానికులు ఆటోలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. దీంతో నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడిన నేపథ్యంలో తొలుత ఈ సంఘటనకు సంబంధించి గుర్తు తెలియని వ్యక్తిగా పోలీసులు కేసు నమోదు చేశారు. అతని ఫోటోలను సోషియల్ మీడియా ద్వారా వివిధ సామాజిక మాధ్యమాలలో పంపారు. ఉదయం 9 గంటల సమయంలో సామాజిక మాధ్యమాల ద్వారా విషయాన్ని తెలుసుకున్న వారి కుటుంబ సభ్యులు బంధువులు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చేరుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించి గాయపడిన వ్యక్తి నగర శివారులోని పంగల్ రోడ్డుకు చెందిన ఆటో డ్రైవర్ అశోక్ కుమార్ అని గుర్తించారు. వారి కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న అతను బుధవారం రాత్రి ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడని తెలిపారు. తరువాత ఏమి జరిగిందో తమకు తెలియదని సోషల్ మీడియా ద్వారా విషయం తెలుసుకొని ఆసుపత్రికి వచ్చామని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ అంశానికి సంబంధించి వన్ టౌన్ సీఐ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ అతని స్నేహితుడు గోవిందరాజులు ఇతనికి మధ్య డబ్బుల వ్యవహారం ఉంది అని అశోక్ కుమార్ గోవిందరాజులు డబ్బులు బాకీ ఉన్నాడనే అంశానికి సంబంధించి మాట్లాడుకునేందుకు బుధవారం రాత్రి అతనిని పిలిపించారని తెలిపారు. ఇద్దరు వచ్చిన తర్వాత గోవిందరాజులు పథకం ప్రకారం తనతో తెచ్చుకున్న కారం అతని కళ్ళలోకి చల్లి అతనిని పిడి బాకుతో తలకు గొంతు పైన శరీరంపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు ఆయన తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి నిందితుడు గోవిందరాజులు పరారీలో ఉన్నాడని అతనిని అదుపులోకి తీసుకుంటే మరిన్ని వివరాలు తెలుస్తాయని ఆయన తెలిపారు. అతని పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉందని ఇప్పటికే అతనికి శస్త్ర చికిత్స పూర్తి చేసినట్లు వైద్యులు నిర్ధారించారని అన్నారు. ఈ సంఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలపై ఎస్మా ప్రయోగించడంపై దురదృష్టకరం

**– అంగన్వాడీ కార్యకర్తలకు సంపూర్ణమద్దతు**

**– జనసేన నాయకులు మంచి శివశంకర్**



కదిరి, మేజర్‌న్యూస్ : గత 31రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె చేస్తున్నారని, వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకుండా కార్యకర్తలపై ఎస్మాను ప్రయోగించడం దురదృష్టకరమని బ్లూమూన్ విద్యా సంస్థల చైర్మన్, జనసేన నాయకులు మంచి శివశంకర్ వాపోయారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ భైరవప్రసాద్, నాయకులు మంచి శివశంకర్, చిన్నపరెడ్డి, ఇతర నాయకులు మద్దతు పలికారు. అనంతరం శిబిరంలో బ్లూమూన్ విద్యా సంస్థల చైర్మన్, జనసేన నాయకులు మంచి శివశంకర్ మాట్లాడుతూ ప్రజల చేత, ప్రజల సంక్షేమం కోసం పాటు పడకుండా ఆ విషయాన్ని మరచి తాము రాజులమని భావనలో ఉన్నారని, వారికి వచ్చే ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. వైసీపీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులు గురి చేస్తోందని, అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను అమలు చేయకుండా వారిని రోడ్లపైకి తీసుకొచ్చారంటూ విమర్శించారు. కార్యకర్తలకు కనీస వేతన ఇవ్వాలని, వర్కర్ల కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ రూ. 5లక్షలు ఇవ్వాలని, ఇతర డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రతి ఉద్యోగి రోడ్డెక్కారని, వారి సమస్యలు తీర్చకుండా పార్టీ ఎమ్మెల్యేలను మారుస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందన్నారు. ప్రభుత్వం దిగి వచ్చి వెంటనే అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలన్నారు. జనసేన పార్టీ అంగన్వాడీ కార్యకర్తల సంపూర్ణ మద్దతు తెలుపుతోందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జీఎల్ నరసింహులు, జగన్మోహన్, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాబున్నీసా, కార్యకర్తలు, జనసేన నల్లచెరువు కన్వీనర్ రవికుమార్, కిన్నెర మహేష్ , హరిబాబు, ప్రతాప్, రాజ్‌కుమార్, గంగరాజు, రామ్మోహన్, నాగరా జు, రామచంద్ర, రఘు, ఐనుద్దీన్, రవి పాల్గొన్నారు.

# వెనకబడిన వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేర్చాలి

**– వడ్డే ఓబన్న జయంతి వేడుకలలో జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న 217 వ జయంతిని భారతీయ వడ్డెర ఐక్యత ఎస్టీ సాధన సమితి సభ్యులు అనంతపురం నగరంలోని టవర్ క్లాక్ కూడలి వద్ద నిర్వహించారు. ముఖ్య అతిథిగా జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత హాజరై వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ రాష్ట్రంలో వడ్డెర్లు దాదాపు 35 లక్షల మంది ఉన్నారని వారిదామాషా ప్రకారం రాజకీయ ప్రాధాన్యతను కల్పిస్తూ వారిని ఎస్టీ జాబితాలోకి చేర్చాలని జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల సందర్భంగా అనేక హామీలు ఇచ్చి వడ్డెర్లను నమ్మించి మోసం చేశాడన్నారు. ఇసుక కొరత తీవ్రంగా ఉండి వడ్డెర్ల ప్రధాన జీవనాధారమైన భవన నిర్మాణం దెబ్బతిని ఆ కార్మికులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు రాష్ట్రంలో దాపరించాయని కచ్చితంగా మీ సమస్యలను మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రముఖ స్వతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న జయంతి వర్ధంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తరతరాలుగా రాళ్లు కొడుతూ జీవనం సాగిస్తున్న వడ్డెర కార్మికులు ఆరోగ్య ప్రమాదవశాత్తు మృతి చెందితే ఆ కుటుంబానికి తక్షణమే ప్రభుత్వం రూ. 10 లక్షలు ఆర్థిక సహాయం అందించాలన్నారు. వడ్డెర్ల కార్పొరేషన్ నిధులు పెంచి ఆ నిధులు సకాలంలో విడుదల చేసి వడ్డెర్లను ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర్ల ఎస్టీ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కుల్లాయప్ప , రాష్ట్ర అధ్యక్షులు వడ్డే సురేష్ ,ఉపాధ్యక్షులు నాగేశ్వర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోగుల ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు పీట్ల ఆనంద్ ,సలహాదారులు మల్లెల కాసిం సాకే నాగరాజు, కుమార్ మహేష్ రామాంజనేయులు కుంచపు లక్ష్మన్న గోగుల వెంకటనారాయణ కుమార్ ఎర్రిస్వామి వంశీ రామకృష్ణ జనసేన పార్టీ వీర మహిళలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలు వినూత్న నిరసన



నల్లమాడ ,మేజర్ న్యూస్ : నెల రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు ఆందోళన కార్యక్రమం చేయడం జరుగు తోంది. ప్రభుత్వం పరిష్కరించక పోవడం తో గురువారం ఎంపీడీ వో కార్యాలయం ముందు 31 వ రోజు వినూత్నంగా నిరసన కార్యక్రమం నిర్వహిం చారు. ప్రాజెక్టు లీడర్ రంగమ్మ, సెక్టార్ లీడర్లు పద్మావతి, మేరీ, సుజాత, లక్ష్మీదేవి, అరుణమ్మ,కమలమ్మ, గంగాదేవి తదితరులు ప్రభుత్వం మొండి వైఖరి అవలంబి స్తుం దని, న్యాయమైన సమస్యలు పరిష్కరిం చేంతవరకు సమ్మె విరమించే ప్రసక్తే లేదన్నారు. సెక్టర్ వ్యాప్తంగా కార్యకర్తలు, ఆయాలకు ఉన్నతాధి కారుల ఆదేశాల మేర కు నోటీసులు జారీ చేస్తున్నారని, తాము నోటీసులు తీసుకునే ప్రసక్తే లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి న్యాయమైన సమస్యలు పరిష్క రించాలని, సమాన పనికి సమాన వేతనం, మెయిన్ వర్కర్ల తో పాటు మినీ సెంటర్ వర్కర్లు సమాన వేతనం ఇవ్వాలని, హెచ్ఆర్ పాలసీని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో మండలాం లోని అంగన్వాడి , కార్యకర్తలు హెల్పర్లు పాల్గొన్నారు.

## వైసిపి సమన్వయకర్త పర్యటన



నల్లచెరువు, మేజర్ న్యూస్ : కదిరి వైసిపి సమన్వ యకర్త మగ్బుల్ అహ్మద్ గురువారం మండల కేంద్రంలో గురువారం పర్యటించారు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమా లలు వేసి నివాళుల ర్పించారు. కార్యక్ర మంలో రాష్ట్ర సి.ఇ.సి సభ్యులు పూ లశ్రీనివా సులు రెడ్డి , ఇతర నాయ కులు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డె ఓబన్న జయంతి ఉత్సవం



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండల కేంద్రంలో పెద్ద ఎత్తున వడ్డె ఓబన్న జయంతి ఉత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హిందూపురం నియోజకవర్గ పరిధిలోని వడ్డెర సోదరులు తరలివచ్చారు. వడ్డే ఓబన్న విగ్రహాన్ని రథోత్సవ పల్లకిలో ఉంచి, రథోత్సవ పల్లకిని ఊరేగింపుగా మండల కేంద్రంలోని వీధుల్లో తిప్పుతూ వడ్డే ఓబన్న జ యంతి ఉత్సవాన్ని చాలా ఉత్సాహంగా నిర్వ హించారు. వడ్డె ఓబన్న జయంతిని వడ్డెర్ల దినోత్సవంగా ప్రభుత్వాలు అధికారికంగా ప్రకటిం చాలని వడ్డెర సోదరులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కుల బంధువులందరూ పాల్గొన్నారు. వడ్డెర్లకు అన్ని విధాలైన సహాయ సహకారాలు రిజర్వేషన్లు హక్కులు మొదలైనవన్నీ కూడా సంపూర్ణంగా అందేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని, తమ వర్గానికి న్యాయం చేకూరేలా చూడాలని వడ్డెర సంఘం నాయకులు తెలియజేయడం జరిగింది.

## చిలమత్తూరు వైసిపి కన్వీనర్‌గా బలిజపల్లి రాజారెడ్డి నియామకం..



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : హిందూపురం నియోజకవర్గం చిలమత్తూరు మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ గా సీనియర్ నాయకులు బలిజపల్లి రాజారెడ్డిని నియమించినట్లు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సూచించారు.

## ఆర్ఈఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని ఉపాధ్యాయ భవనంలో రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ఈఎఫ) నూతన క్యాలెండర్ ఆవిష్కరణ రాష్ట్ర అధ్యక్షుడు జి నాగభూషణం, జిల్లా అధ్యక్షులు ఆర్ నారాయణ నాయక్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డిప్యూటీ కలెక్టర్ నీలమయ్య , బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కుష్బూ కొఠారి ముఖ్య అతిథులుగా హాజరై నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘాలు బలోపేతం కావలసిన అవసరం ఉందన్నారు. ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించడానికి నిరంతరం పోరాటం చేయాలన్నారు ప్రతి ఉద్యోగి ఒకరినొకరు సహకరించుకుని ఐకమత్యంతో ముందుకెళ్లాలన్నారు మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను, ఆలోచన విధానాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఈ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ఉమాశంకర్, ఎం ఓబులేసు, బి రాజశేఖర్, ఎం శ్రీరాములు, విశ్వవిద్యాలయాల రాష్ట్ర అధ్యక్షులు సి చింతన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బి నారాయణప్ప, బిసి ఓబిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్టా శ్రీధర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ జి నాగభూషణం, బీసీ టి యు రాష్ట్ర అధ్యక్షులు బీరప్ప ,వాల్మీకి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గంగాధర్, బిఈడి అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు నారాయణస్వామి, బిసి ఓబిసి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పిడుగు శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి శివ ప్రసాద్, ఆర్ ఇ ఎఫ్ మహిళా అధ్యక్షురాలు కే అన్నపూర్ణ ,ఎస్ టి యు మాజీ అధ్యక్షులు జే రామన్న, ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు సూర్యుడు, మండల విద్యాశాఖ అధికారి ఆత్మకూరు రామాంజనేయులు, ఏపీటీఎఫ్ 1938 జిల్లా అధ్యక్షులు రవీంద్ర, ఆర్ ఈ ఎఫ్ రాయలసీమ జోన్ ప్రధాన కార్యదర్శి కె నారాయణస్వామి ,జిల్లా ప్రధాన కార్యదర్శి టి ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జనసేన అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టి సి వరుణ్ పత్తి చంద్రశేఖర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జనసేన పార్టీ అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న పత్తి చంద్రశేఖర్ అన్న ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వరుణ్ అభిలాషించారు. అనంతరం కేక్ కట్ చేసి జనసేన నాయకులు కార్యకర్తలకు పంచిపెట్టారు. ముందుగా కాపు సంక్షేమ సేన ఆధ్వర్యంలో కాపు సంక్షేమ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పత్తి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వర్, జిల్లా నాయకులు అవకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, లాల్ స్వామి, రమణ, జక్కిరెడ్డి ఆదినారాయణ, కిరణ్, లోకేష్, కాపు సంక్షేమ సేన నాయకులు సంజీవ రాయుడు, వెంకటనారాయణ పాల్గొన్నారు.